# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ సోమవారం, 01 - సెప్టెంబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 33 పేజీలు 08 వెల : 6/-




## ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేస్తాం

- సరిహద్దులో శాంతి, సుస్థిరత నెలకొన్నాయి
- జిన్‌పింగ్‌తో మోడీ గంటకు పైగా భేటీ
- శాంతి, అభివృద్ధికి దోహదం : ఎస్‌సీఓ సమావేశంలో జిన్‌పింగ్

**తియాంజిన్ :** పరస్పర విశ్వాసం, గౌరవం ఆధారంగా చైనాతో సంబంధాలను పెంచుకునేందుకు భారత్ కృతనిశ్చయంతో ఉన్నదని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) నేతల సదస్సుకు ముందు ఆయన ఆదివారం చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశమయ్యారు. కజన్‌లో గత సంవత్సరం జరిగిన సమావేశంలో ఫలప్రదమైన చర్చలు జరిపామని, ద్వైపాక్షిక సంబంధాలకు అవి సానుకూల దిశను అందించాయని జిన్‌పింగ్‌కు తెలిపారు. మోడీ అభిప్రాయంతో జిన్‌పింగ్ ఏకీభవించారు. 'గత సంవత్సరం కజన్‌లో విజయవంతంగా జరిగిన సమావేశం కారణంగా భారత్–చైనా సంబంధాలు పున్నప్రారంభమయ్యాయి. రెండు దేశాల మధ్య అభిప్రాయాల మార్పిడి, సహకారం కొనసాగుతున్నాయి' అని ఆయన చెప్పారు. గత సంవత్సరం అక్టోబర్ 23న కజన్‌లో జరిగిన బ్రిక్స్ నేతల సదస్సు సందర్భంగా ఇరువురు నాయకులు భేటీ అయిన విషయం తెలిసిందే. భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ ఈ మధ్య గత సంవత్సరం డిసెంబరులో జరిగిన సమావేశాన్ని మోడీ ప్రస్తావించారు. సరిహద్దు నిర్వహణపై రెండు దేశాల ప్రత్యేక ప్రతినిధులు ఒక ఒప్పందానికి వచ్చారని చెప్పారు. సరిహద్దులో నిస్సైనికీకరణ జరిగిన తర్వాత ఇప్పుడు శాంతి, సుస్థిరత

మిగతా 8లో..

# కాళేశ్వరంపై సీబీఐ

### కల్వకుంట్ల కాదు.. కల్వకుండా చేసే కుటుంబం

- ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలపై సమగ్ర విచారణకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం
- అసెంబ్లీలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై చర్చ అనంతరం సీఎం రేవంత్ ప్రకటన
- కమీషన్ల దండుకునేందుకు తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు మార్చారని ఆరోపణ
- బీఆర్ఎస్ హయాంలోనే ప్రాజెక్టు కూలిందని వెల్లడి...
- కేసీఆర్, హరీశ్, ఈటల సహా అధికారులే బాధ్యులని స్పష్టీకరణ
- కేసీఆర్ దోపిడీ దొంగగా మారి రూ. లక్ష కోట్ల తెలంగాణ సొత్తు దోచుకున్నారని ధ్వజం
- కేసీఆర్, ఆయన కుటుంబానికి ఫాంహౌస్లు, మీడియా సంస్థలు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీత
- అర్ధరాత్రి 1:40 గంటల వరకు నివేదికపై కొనసాగిన చర్చ.



**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో జరిగిన అవకతవకలు, ప్రజాధనం దుర్వినియోగం, అవినీతి ఆరోపణలపై విచారణను సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)కి అప్పగిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ ప్రాజెక్టులో అంతరీరాష్ట్ర అంశాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన వివిధ శాఖలు, ఏజెన్సీలు పాలుపంచుకున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రాజెక్టు డిజైన్, నిర్మాణం, ఫైనాన్సింగ్లో వ్యాప్కోస్ వంటి కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు, పీఎఫ్సీ, ఆర్సీ వంటి ఆర్థిక సంస్థలు పాలుపంచుకున్నందున సీబీఐకి విచారణ అప్పగించడం సముచితమని తను ప్రభుత్వం భావిస్తుందన్నారు. శాసనసభలో ఆదివారం జరిగిన 'కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం. జస్టిస్ పీసీ ఘోస్ విచారణ కమిషన్ నివేదిక'పై జరిగిన సుమారు తొమ్మిదిన్నర గంటలపాటు జరిగిన సుదీర్ఘ చర్చకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం ఇచ్చారు. ఆదివారం అర్ధరాత్రి 1:40 గంటల వరకు సాగిన శాసనసభచర్చలో సీఎం రేవంత్ ఈ మేరకు కీలక ప్రకటన చేశారు.

మిగతా 8లో..

## చర్చ అసెంబ్లీలో కాదు.. పార్లమెంటులో జరగాలి

### సీఎంకు దమ్ముంటే జంతర్‌మంతర్ వద్ద ఆమరణ దీక్ష చేయాలి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :** ఎన్ని రాజకీయ విమర్శలు చేసినా బీసీ రిజర్వేషన్ల బిల్లుకు చట్టబద్ధత రాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. శాసనసభ వర్షాకాల సమావేశాల్లో రెండోరోజైన ఆదివారం పురపాలక, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లులను మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, సీతక్క ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా జరిగిన చర్చలో కేటీఆర్ మాట్లాడుతూ ఈ బిల్లు మన పరిధిలో లేదని తేల్చి చెప్పారు. 42శాతం రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ ఇరుక్కుపోయిందనీ, అందుకే తమ పరిధిలో లేని అంశంపై చట్టం తీసుకువచ్చి బీసీలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎంతమంది ఉంటే అంత ప్రాతినిధ్యం ఉండాలని రాహుల్ గాంధీ చెబుతున్నారనీ, అలాంటప్పుడు 42 శాతం రిజర్వేషన్ల అంశాలపై పార్లమెంట్‌లో ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. మార్చిలో బిల్లు పాస్ చేసిందానికి, ప్రస్తుత బిల్లుకు తేడా ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. అప్పుడు చేయని రాష్ట్రపతి, గవర్నర్ ఇప్పుడు సంతకాలు ఎలా చేస్తారని నిలదీశారు. ప్రభుత్వాలు చేసిన చట్టాలు లొసుగులు లేకుండా చేసుకుంటే మంచిదని సూచించారు. కేవలం బీసీ డిక్లరేషన్లు ఇచ్చి వదిలేస్తే సరిపోదనీ, డెడికేషన్ ఉండాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే డిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేయాలని డిమాండ్ చేశారు. బిల్లుకు సంబంధించి ఢిల్లీలో ప్రధానమంత్రి దగ్గర అఖిలపక్షానికి సమయం తీసుకోవాలనీ, తాము కూడా మద్దతిస్తామని స్పష్టం చేశారు. ఢిల్లీలో చెప్పులు ఎత్తుకొని పోతారని రేవంత్ అంటున్నారనీ, ఇలా మాట్లాడిన తర్వాత ఎవరు అపాయిమెంట్ ఇస్తారని ప్రశ్నించారు. బీసీల రిజర్వేషన్లు తెలంగాణలో ఆమోదం పొందకముందే ఇక్కడి ప్రజల సొమ్ముతో బీహార్లో ముఖ్యమంత్రి తన ఫొటోలతో పత్రిక ప్రకటనలు ఇచ్చుకుంటున్నారని ఆరోపించారు.

మిగతా 8లో..



## కాంగ్రెస్-బిఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్

### బిజెపి శాసనసభాపక్షం నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ఆరోపించిన రాష్ట్ర ప్రభుత్వం కేవలం మూడు బ్యారేజీలపైనే విచారణ జరిపించడాన్ని బట్టి చూస్తుంటే కాంగ్రెస్–బిఆర్ఎస్ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ అయ్యిందన్న అనుమానం కలుగుతున్నదని బిజెపి శాసనసభాపక్షం నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. అవినీతి చేసిన వారిని జైలుకు పంపించకుండా కంటి తుడుపు చర్యగా జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టారని ఆయన విమర్శించారు. ఆదివారం అసెంబ్లీ సమావేశంలో పిసి ఘోష్ కమిషన్ నివేదికపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దోషులను శిక్షించాలన్న ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని విమర్శించారు. కమిషన్ల కోసం ప్రాజెక్టు కట్టారని ఆరోపించిన వారు మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావుపై కేసులు పెట్టబోమని అంటున్నారని ఆయన కాంగ్రెస్‌నుద్దేశించి విమర్శించారు. కమిషన్ నివేదికలో కెసిఆర్ పేరు ఎందుకు లేదని ఆయన ప్రశ్నించారు. అవినీతి చేసిన వారిపై ఏమి చర్యలు తీసుకుంటారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లక్ష కోట్ల దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకునే వరకు ప్రజలు ఊరుకోరని ఆయన తెలిపారు. సిబిఐ లేదా సిట్ విచారణ జరిపిస్తారా? చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కమిషన్ ఎందుకు వేశారో, అసెంబ్లీ సమావేశాలను హడావుడిగా ఎందుకు ఏర్పాటు చేశారో అర్థం కావడం లేదని మహేశ్వర్ రెడ్డి అన్నారు. మజ్లీస్ శాసనసభాపక్షం నాయకుడు అక్బరుద్దీన్ ఒవైసీ ప్రసంగిస్తూ సాగు నీటి ప్రాజెక్టులు ఏటిఎంలా మారాయని విమర్శించారు. గతంలో కూడా న్యాయ విచారణ కమిషన్లను నియమించినా చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఏటిఎంల పాస్ వర్డ్లు మారుతున్నాయని ఆయన విమర్శించారు. న్యాయ విచారణ అనంతరం మంత్రుల కమిటీని నియమిస్తున్నారని, ఆ తర్వాత చర్యలు తీసుకుంటున్నారని ఆయన అన్నారు.

## 30 లోపు స్థానిక సంస్థల ఎన్నికలు

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబరు 30 లోపు నిర్వహించనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఈ మేరకు 10వ తేదీ తర్వాత నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉందని చెప్పారు. మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరుగుతాయన్నారు. ఆదివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నల్లగొండ జిల్లాకు నీళ్లు రాకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి అడ్డుకున్నారని ఆరోపించారు. డిమాండ్‌కు అనుగుణంగా కేంద్రం నుంచి యూరియా అందకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు.

## కాళేశ్వరానికి కర్త, కర్మ, క్రియ కెసిఆరే

### దేశంలో అతిపెద్ద మానవ తప్పిదం కాళేశ్వరం

### డ్యామ్‌కు, బ్యారేజీకి తేడా లేకుండా పనులు

### సిడబ్లుసి అనుమతి లేకుండానే నిర్మాణం : అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్

**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :** సిడబ్లూసి అనుమతి లేకుండానే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం జరిగిందని ఈ విషయాన్ని పిసి ఘోష్ కమిషన్ తన నివేదికలో పేర్కొందని ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. దీనికి కర్త, కర్మ, క్రియ మాజీ సిఎం కెసిఆర్ అని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం అసెంబ్లీలో పిసి ఘోష్ కమిషన్ నివేదికపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి లఘు చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద మానవ తప్పిదం కాళేశ్వరం నిర్మాణమని, అధికారులు హెచ్చరించినా ఆనాడు కెసిఆర్ వినలేదని మంత్రి ఉత్తమ్ సభకు వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రపంచంలోనే అతిపెద్ద మ్యాన్ మేడ్ డిజాస్టర్ అని ఆయన అన్నారు. మేడిగడ్డ నిర్మాణం మాజీ సిఎం కెసిఆర్‌ది వ్యక్తిగత నిర్ణయమని

మిగతా 8లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
01-09-2025
2

## వినాయక నిమజ్జన ఊరేగింపులకు డీజేకి అనుమతులు లేవు



**చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవు.**

**చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ షేక్ నాగుల్ మీరా.**

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని గ్రామాల్లో వినాయక నిమజ్జనానికి డీజేకి ఎటువంటి అనుమతులు లేవని ఎవరైనా చట్టాన్ని వ్యతిరేకించి డీజేను పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగుల్ మీరా హెచ్చరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినాయకుని నిమజ్జన ఊరేగింపులో రాజకీయాలకు సంబంధించిన పాటలుగాని, పెద్ద పెద్ద సౌండ్ బాక్సులతో ప్రజలకు ఇబ్బంది కలిగించినా,గొడవలు పెట్టుకున్న చట్టపరంగా తీసుకుంటామన్నారు. నిమజ్జనానికి కేటాయించిన సమయంలోనే మాత్రమే ఊరేగింపును ముగించుకుని నిమజ్జనాన్ని ప్రశాంతంగా పూర్తి చేయాలని కోరారు. అత్యుత్సాహంతో అల్లర్లకు పాల్పడిన,బైకులతో రేసులు చేసిన, డీజే లను ఉపయోగించిన వెంటనే ఆ వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జన ఊరేగింపు కొనసాగాలని మండలం మొత్తం పోలీస్ శాఖ పరిరక్షణలో ఉందని ప్రతి ఒక్కరూ దీనికి సహకరించాలని ఎస్ఐ కోరారు

## కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన బీసీ కులగణన లెక్కలు ఒక తప్పుల తడక

**వక్ఫ్ ఆస్తులను బీసీలకు పంచిపెట్టే దమ్ము రేవంత్ సర్కార్ కు ఉందా..?**

**మీడియా పాయింట్ వద్ద నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన బీసీ కుల గణన లెక్కలు ఒక తప్పుల తడక అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్త ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన బీసీ రిజర్వేషన్ బిల్ పై నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యుడు ధన్పాల్ సూర్యనారాయణ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. ప్రభుత్వం వెల్లడించిన గణాంకాల ప్రకారం హిందూ బీసీలు 46.25 % అని, ముస్లిం బీసీలు 10.8% అని తేల్చి ముస్లింలను బీసీ వర్గంలో చేర్చి బీసీల హక్కులను కాలరాసే ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. బీసీ బిడ్డల రిజర్వేషన్లను ముస్లింలకు పంచి పెట్టె రేవంత్ సర్కార్ కు ముస్లింల వక్ఫ్ భూములను బీసీ బిడ్డలకు పంచే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. ఇది బీసీ డిక్లరేషన్ బిల్ కాదు... ఇది ముస్లిం రిజర్వేషన్ బిల్ అని గుర్తు చేశారు. మతపరమైన ఈ రిజర్వేషన్లను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అని స్పష్టం చేసారు. మతం ఆధారంగా ఇచ్చే రిజర్వేషన్ను ఎప్పటికీ అంగీకరించలేమని, 42 శాతం మొత్తం రిజర్వేషన్ బీసీలకే రావాలని డిమాండ్ చేసారు. అసలు కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే, నిజంగా ప్రేమ ఉంటే కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా ఏ తుంగలో తొక్కరో సమాధానం చెప్పాలన్నారు. సంవత్సరానికి 20 వేల కోట్ల చొప్పున లక్ష కోట్ల సంక్షేమ నిధి ఎక్కడ..? గత సంవత్సరం బడ్జెట్ లో కేవలం 9200 కోట్లు మాత్రమే పెట్టి బీసీలను మోసం చేసినందుకు క్షమపన చెప్పలన్నారు. బీసీలకు 10 లక్షల వడ్డీ లేని రుణాలు ఎన్ని ఇచ్చారో ప్రభుత్వం లెక్కలు చెప్పాలని, వెంటనే బీసీలకు వడ్డీ లేని 10 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం ఫీ రియంబర్స్ మెంట్ విడుదల చేయక బీసీ బిడ్డలు చదువుకు దూరం అవుతున్నారని, వెంటనే ప్రభుత్వం ఫీ రియంబర్స్ మెంట్స్ విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలపై ప్రేమ ఉంటే ముందు ముస్లింలను 10% బీసీ రిజర్వేషన్ నుంచి తొలగించాలన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చాలని లేదంటే ఏ స్థానిక ఎన్నికల కోసం కాంగ్రెస్ ఈ డ్రామాలు ఆడుతున్నారో అదే స్థానిక ఎన్నికల్లో బీసీ బిడ్డలు కాంగ్రెస్ ను బొంద పెట్టడం ఖాయం అని హెచ్చరించారు.

## ఎస్సారెస్పీ అధికారులపై చర్యలు తీసుకోవాలి

**ఎకరాకు 25వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి**

**ఎస్సారెస్పీ అధికారుల నిర్లక్ష్యం వల్లనే గ్రామాలు ముంపు గురయ్యాయి**

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్



నీటి పారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే వరద నీరు గ్రామాలను ముంచేత్తిందని వీరి పై చర్యలు తీసుకోవాలని బోధన్ జెఏసి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కన్వీనర్ గోపాల్ రెడ్డి మాట్లాడారు.నీటి పారుదల శాఖ అధికారులు వరద ఉధృతిని అంచనా వేయడంలో పూర్తి నిర్లక్ష్యం వహించారాని అన్నారు. కురుస్తున్న వర్ష పాతాన్ని, చెరువులు, వాగుల ద్వారా ప్రాజెక్ట్ లలోకి వస్తున్న నీటిని అంచనా వేసి వరద గేట్లు వెంటనే ఎత్తి వేసినట్టు అయితే గ్రామాలలో వరద ముంపు ఉండేది కాదని అన్నారు. ఎస్ ఆర్ ఎస్పీ అధికారులు పూర్తి బాధ్యత రాహిత్యంగా వ్యవహరించడం వల్లే వరద ముప్పు ఏర్పడిందని అన్నారు.ప్రాణ నష్టం జరగకుండా రెవెన్యూ, పోలీస్ శాఖ పనిచేసిందని కానీ నీటి పారుదల శాఖ అధికారులు పనిచేయక బాధ్యతరహితంగా వ్యవహరించిందన్నారు. నాలుగేళ్ళ క్రిందట జరగని నష్టం ఇప్పుడెలా జరిగించాని ప్రశ్నించారు.ఈ నష్టానికి పూర్తి బాధ్యత ఎస్సారెస్పీ ఎస్సి ,ఈఈ అధికారులదే అన్నారు.వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరద వలన కల్దుర్కి నుండి మంజీరా వరకు 1500 వందల ఎకరాల పంట నీట మునిగిందన్నారు.ఎకరానికి రూ.70 వేలు నష్టపోయారన్నారు. ఒక వేళ రైతు మానసికంగా కుంగిపోయి ఏదైన అఘాయిత్యానికి పాల్పడితే పూర్తి బాధ్యత ఎస్సారెస్పీ ఎస్సి,ఈఈ గారే తీసుకోవాలని చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావు,నీటిపారుదల సెక్రెటరీ,మంత్రి వర్గం విచారణ చేపట్టి ఎస్సి,ఈఈ లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఎకరాకు 25వేల రూపాయల నష్టపరిహారాన్ని ప్రభుత్వం వెంటనే రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో న్యూ డెమోక్రసి నాయకులు మల్లేష్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాల్లో ప్రత్యేక పూజలో పాల్గొన్న సర్వోత్తమ్ రెడ్డి

**కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు మరికంటి అశోక్**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి( పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి ఎస్సీ కాలనీ కాంగ్రెస్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రాం రెడ్డి దామోదర్ రెడ్డి తనయుడు ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి విచ్చేసి గణపతి కి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కటకం సూరయ్య కటకం వెంకన్న వీరబోయిన రాములు పెద్దబోయిన అజయ్ కొండ రాజు మాచర్ల అనిల్ కాలనీవాసులు బొంకూరి నాగయ్య, బొంకూరి రవి,జలంధర్, రమేష్,కొండ నాగేష్,మల్లపాక సుమన్, కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మరికంటి అశోక్,దంతాలపల్లి మనోజ్, బొంకూరి వెంకన్న,బొంకూరి రంజిత్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి బీసీ జన బాంధవుడు

**సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



బీసీ వర్గాలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించే మహోన్నత లక్ష్యంతో, కెసిఆర్ తెచ్చిన 2018 పంచాయతీ రాజ్ చట్టం సెక్షన్ 285 ఎ రద్దు పరుస్తూ, నేడు తెలంగాణ శాసనసభలో చట్ట సవరణ చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క, , పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ ,బిసి సంక్షేమ శాఖమంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ క్యాబినెట్ మంత్రులందరికి బీసీ ప్రజల తరపున, సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ప్రత్యేకించి ధన్యవాదాలు తెలిపారు. 42% రిజర్వేషన్ అమలు చేయాలని, అనుగుణంగా రిజర్వేషన్లపై 50% పరిమితిని, నిన్నటి రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం, ఇవాళ అసెంబ్లీ లో ఆమోదించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బలహీన వర్గాల అభ్యున్నతిపై ఉన్న చిత్తశుద్ధినీ నిరూపిస్తుందని అన్నారు. బిసి ల ఆత్మ బంధువు, బీసీలా పెద్దన్న రేవంత్ రెడ్డి అన్నారు. జనాభా దామాషా పద్ధతిని రిజర్వేషన్ అమలు చేస్తూ, బీసీలకు రాజ్యాధికారం అందించాలని రాహుల్ గాంధీ ఆలోచనను తూచా తప్పకుండా అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ బీసీ వర్గాలు సర్వదా రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, మరియు పెద్దగట్టు లింగమంతుల స్వామి, చైర్మన్ పోలెబోయిన నర్సయ్య యాదవ్,, జిల్లా సేవాదళ్అధ్యక్షులు ఆలేటి మాణిక్యం, డీసీసీ ఉపాధ్యక్షులు సందు రాము యాదవ్, డీసీసీ కార్యదర్శులు రుద్రంగి రవి,నాగుల వాసు, మాజీ కౌన్సిలర్స్ గండూరి రమేష్, అనంతుల యాదగిరి, వేములకొండ పద్మ, మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉట్కూరి దివ్య, తోట సంతోష్ యాదవ్ గొడిశాల అంజి గౌడ్,కోడి శివ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి పుట్టినరోజు వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



నిజామాబాదు జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆదివారం ఉదయం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైన ఈ వేడుకల్లో ఇందల్వాయి బీజేపీ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, సిర్నాపల్లిలో వరద బాధితుల సహాయర్థం అందరు కలసి రూ.10వేలు, నిత్యావసర సరుకులు అందచేశారు. బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాదల నరేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ, ప్రభుత్వ పాఠశాలలో పరీక్ష ప్యాడ్లు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు పానుగాంటి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియచేశారు. అదేవిధంగా డీచ్పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మానవతా సదన్ విద్యార్థులకు పండ్లు, కేక్ కట్ చేశారు. బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు వంశీ గౌడ్ ఆధ్వర్యంలో ఆర్మూర్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నిజామాబాదు నగరం లోని గుమస్తా కాలోని దుర్గాదేవి ఆలయంలో యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆమందు విజయ్ కృష్ణ ఆధ్వర్యంలో ప్రతేక పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, నాగోల్ల లక్ష్మి నారాయణ, న్యాలం రాజు, సతీష్ రెడ్డి, సవిత, యాదల నరేష్, విజయ్, మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులుగా నిత్యం ప్రతి కార్యకర్త కు అండగా ఉంటూ నేనున్న అని భరోసా కల్పిస్తున్నాడన్నారు. సనాతన ధర్మ రక్షణలో ఇందూరు జిల్లాలో ముందు ఉన్నారన్నారు. కార్యకర్తల క్షేమమే తన ఆస్తి నిరంతరం మా కోసం కృషి చేస్తారన్నారు. దినేష్ పటేల్ జన్మదిన వేడుకలు సామాజిక సేవ కార్యక్రమం నిర్వహించమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ప్రమోషన్ల ఘనత కాంగ్రెస్ పార్టీదే

**నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కేశ వేణు**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కేశ వేణు అన్నారు. ఆదివారం బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఇటీవల గెజిటెడ్ హెడ్ మాస్టర్ గా పదోన్నతులు పొందిన బిసి ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేశ వేణు హాజరై మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు లేని సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు ఇస్తున్నామని, ఉద్యోగుల పెండింగ్ బిల్లులు దశల వారీగా విడుదల చేస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ నిజమైన ఎంప్లాయి ఫ్రెండ్లీ ప్రభుత్వమని తెలిపారు. పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ బిసి లకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్నట్లు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాలకృష్ణ, అసోసియేటడ్ అధ్యక్షులు ఎ. మోహన్, గౌరవ అధ్యక్షుడు కైరంకొండ బాబు, కార్యనిర్వాహక అధ్యక్షుడు కంచరి రవికుమార్, కొట్టాల రామకృష్ణ, గౌరవ సలహాదారులు రమణ స్వామి, కొట్టూరు రమేష్, సత్యనారాయణ, ఉపాధ్యక్షులు యు. విజయ్ కుమార్, రామకృష్ణ, శంకర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కాలేశ్వరం అవినీతి కప్పిపుచ్చుకునేందుకే యూరియా కొరత బిఆర్ఎస్ రాద్ధాంతం

**సొసైటీ చైర్మన్ బూరోళ్ల అశోక్**

టైమ్స్ ఆఫ్ వార్త – మాక్లూర్



కాళేశ్వరం అవినీతిని కప్పిపుచ్చుకోవటానికి యూరియా కొరతని, భారతరాష్ట్రసమితి లోల్లి పెట్టి రాద్ధాంతం చేస్తుందని, మాక్లూర్ సహకార సొసైటీ చైర్మెన్ బూరోళ్ల అశోక్ అన్నారు. మాక్లూర్ కేంద్రంలో గల ప్రాథమిక వ్యవసాయసహకార సంఘంకార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా ఈ వాక్యాలు చేశారు. గత బి ఏర్ ఎస్ ప్రభుత్వం కాలేశ్వరం నిర్మాణంలో వేలకోట్ల అవినీతి జరిగిందని ఇట్టి కాలేశ్వరం అవినీతి కుంభకోణంఅసెంబ్లీసమావేశల్లో ప్రవేశడతారని బయపడి కప్పిపూచ్చుకోవటానికి, తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ పై,యూరియా కొరతని లొల్లిపెట్టి,నిందలు మోపుతుందని దయ్యపట్టారు. రాష్ట్రంలో ఎక్కడకూడా యూరియా కొరత లేదని ఎక్కడోకొంత కొరత ఉంటే దానిని భూతద్దంలో చూపెట్టి రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. ఐన ముఖ్యమంత్రి వెంటనే స్పందించి కేంద్ర సర్కార్ తో కొట్లాడి,మెప్పించి, రైతన్నకు కావలసిన యూరియా కొరతలేకుండా చూస్తుంన్నరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈయనతోపాటు మాక్లూర్ మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు రవిప్రకాష్, నిజామాబాద్ మార్కెట్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు,మండల మైనార్టీ అధ్యక్షులు హలీం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగంస్వామి,తదితరులు పాల్గొన్నారు

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
01-09-2025


# కోటగిరిలో తెల్ల రవన్న యువసేన ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలోని గంగపుత్ర సంఘంలో మెగావైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. బోధనకు చెందిన అమృత ట్రూ లైసెన్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని కోటగిరి మాజీ ఎంపీపీ వల్లేపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. తెల్ల రవన్న యువసేన, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా వైద్య శిబిరంలో ఆర్థోపెడిక్ పీడియాట్రిక్, జనరల్ ఫిజీషియన్, కంటి వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహించారు. ప్రముఖ ఆర్థోఎడిక్ వైద్యులు డాక్టర్ ఎం. వి. ఎస్. సుధాకర్,జనరల్ ఫిజీషియన్ డాక్టర్ షేక్ షావలి, పీడియాట్రిక్ వైద్యులు డాక్టర్ విఘ్నేశ్వర్, వైద్య పరీక్షలు నిర్వహించారు. లైన్స్ కమిటీ ఆసుపత్రి వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరంలో సుమారు 300 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు జరిపి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వల్లేపల్లి శ్రీనివాసరావు, టిఆర్ఎస్ నాయకులు తెల్ల రవికుమార్, మోరే కిషన్, సమీర్, శ్యాం సుందర్ గౌడ్, శంకర్ గౌడ్, నజీర్, కప్ప సంతోష్, అరుణ్



గౌడ్, చిన్న అరవింద్, గౌతమ్, గంగా ప్రసాద్ గౌడ్, యోగేష్, మహేష్ రెడ్డి, రుద్రాంగి సందీప్, డాన్ రాజు, మేత్రి గంగాధర్, రహీం, గూడు, దామరంచ సంతోష్, వర్షిత్, బుట్టి సాయి తేజ, బర్ల అర్పిత్, వడ్ల ఉమాకాంత్, వల్లభాపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, లైన్స్ క్లబ్ ప్రతినిధులు హనుమంతరావు పటేల్, పెద్ద కాపు శ్రీకాంత్, గంగపుత్ర సంఘం అధ్యక్షులు సాయిలు, కాముట్ల సాయిలు, మస్కుల గంగారం, పుష్కల సాయిలు, మాస్కుల సాయిలు, దత్తు, మల్కయ్య, ఉషం వడ్డెయ్య, శ్రీగంధం గంగారం, శ్రీగంధం చిన్న గంగారం, కొప్పుల సాయిలు, కొప్పుల పోశెట్టి, పాల్గొన్నారు.

# గృహ నిర్మాణ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం



**టైమ్స్ అఫ్ వార్త చింతకాని**
ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన పేదరికంతో అల్లాడుతూ ఉండటానికి ఇల్లు లేక ఆర్థిక ఇబ్బందులతో అల్లాడుతున్న దూదేకుల కులానికి చెందిన షేక్ ఖాసీం సాహెబ్ సన్నాఫ్ మదర్ సాహెబ్ గృహ నిర్మాణం ఖర్చుల నిమిత్తం కొరకు బిఆర్ఎస్ పార్టీ చింతకాని మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య ఇసుక కంకరను, గుర్రం రమేష్ సుమారు 20000 రూపాయలను గృహ నిర్మాణ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు పెంట్యాల భారతమ్మ , బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పాపినేని రంగారావు , గ్రామ కార్యదర్శి ,తుడుం కృష్ణ , మాజీ సర్పంచ్ తుడుం రాజేష్ , కంబాల చిన్న వెంకట , మాజీ ఉపసర్పంచ్ తుళ్లూరు అచ్చయ్య ,నున్న గోపాలరావు, పెంట్యాల నాగులు మీరా , పులి శ్రీనివాసరావు , గుర్రం శ్రీనివాస్ రావు, తుడుం రవి , షేక్ సిద్దా సాహెబ్ , పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు పంటలు, ఇళ్లు దెబ్బతిన్న బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి




**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్**
బోధన్ నియోజకవర్గంలో గతవారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న పంటలు, ఇళ్లకు ప్రభుత్వం తక్షణమే సహాయం అందించాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. ప్రభాకర్ డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం పరిధిలోని వరద ప్రభావిత ప్రాంతాలైన బోర్గం, నీలా,తాడ్బిలోలి, కందకుర్తి గ్రామాలను అఖిల భారత ఐక్య రైతు సంఘం,ఆల్ ఇండియా ప్రగతిశీల కిసాన్ మజ్దూర్ సంఘ్ బృందం సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ భారీ వరదల కారణంగా సుమారు 20వేల ఎకరాల్లోని చేతికొచ్చిన సోయా పంట పూర్తిగా మునిగిపోయిందని ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. సోయా పంటకు ఎకరాకు రూ. 70 వేలు, వరి పంటకు రూ. 50వేలు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులు మనోధైర్యాన్ని కోల్పోకుండా, పంటలకు బీమా వర్తించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కందకుర్తి గ్రామంలో వరదల వల్ల ఇళ్లు పూర్తిగా దెబ్బతిని సర్వం కోల్పోయిన బాధితులకు తక్షణమే రూ. 10లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని ప్రభాకర్ డిమాండ్ చేశారు. అలాగే, వరద ముంపునకు గురైన ఇళ్లను శుభ్రం చేయడానికి అధికారులు సహాయం అందించాలని, అంటువ్యాధులు ప్రబలకుండా గ్రామంలో శానిటేషన్ చేయించాలని కోరారు. బాధితులకు నిత్యావసర వస్తువులను వెంటనే సరఫరా చేయాలని, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు గ్రామాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. వరద బాధితులకు తక్షణ సహాయం అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ప్రభాకర్ విమర్శించారు. రైతులు,బాధితుల పేరుతో ప్రకటనలు చేయడం తప్ప, క్షేత్ర స్థాయిలో సహాయక చర్యలు చేపట్టడం లేదని ఆయన దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ప్రగతిశీల కిసాన్ మజ్దూర్ సంఘ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రామకృష్ణ, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.దేవరాం, రైతు నాయకులు పుట్టి నాగన్న, జిల్లా అధ్యక్షులు సురేష్, ప్రధాన కార్యదర్శి గుమ్ముల గంగాధర్, మాస్ లైన్ రూరల్ నాయకులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర బృందం గ్రామాల పర్యటన

**టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్**
భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర శాఖ అధ్యక్షులు శ్రీ కొండపల్లి శ్రీధర్ రెడ్డి , వారితో పాటు రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకుల బృందం గత నాలుగు రోజుల క్రితం కామారెడ్డి జిల్లాలో అధిక వర్షం కురవడంతో జిల్లాలోని అనేక గ్రామాలలో పెద్ద మొత్తంలో పంట నష్టం మరియు ఆస్తి నష్టం జరిగినది .రాష్ట్ర కిసాన్ బృందం ఈరోజు కామారెడ్డి నియోజకవర్గంలోని భిక్కనూరు మండలంలో అంతంపల్లి, రామేశ్వరపల్లి, మరియు లక్ష్మీదేవి పల్లి గ్రామాలలో పర్యటించి పంట నష్టంను పరిశీలించి రైతులతో మాట్లాడడం జరిగినది .ఈ సందర్భంగా రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీ కొండపల్లి శ్రీధర్ రెడ్డి ,జిల్లా వ్యవసాయ అధికారులతో మాట్లాడడం జరిగింది రైతులకు వంట నష్టంను ఎకరాకు 50 వేల చొప్పున పంట నష్టపరిహారం ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా తరపున ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయనైనది. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసింది ఏమీ లేదని ఈ సందర్భంగా అన్నారు .కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతులకు ప్రవేశపెట్టిన ,ఫసల్ బీమా పథకమును ,ఈ రాష్ట్రంలో అమలు చేయకపోవడం వలన రైతులు పెద్ద మొత్తంలో నష్టపోయినారు. అని అన్నారు ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే పసల్ బీమా పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు శ్రీ నీలం చిన్న రాజులు, మాట్లాడుతూ ఈ జిల్లాలో రైతులకు మరియు కౌలు రైతుల వద్దకు వ్యవసాయ అధికారులను పంపించి జిల్లాలో నష్టపోయిన పంట నష్టాన్ని రైతు వారిగా అంచనా వేసి ఈ ప్రభుత్వానికి నివేదిక అందించాలని అలాగే నష్టపోయిన రైతులకు తక్షణమే ప్రభుత్వము నష్టపరిహారాన్ని చెల్లించాలని ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన



కార్యదర్శి శ్రీ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ ,రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ రెడ్డి ,రాష్ట్ర నాయకులు రాజేందర్ రెడ్డి, గంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కాటిపల్లి భాస్కర్ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్రావు ,మండల పార్టీ అధ్యక్షులు ఉప్పరి రమేష్, కిషన్ మోర్చా మండల అధ్యక్షులు ఎస్ జైపాల్ రెడ్డి ,జిల్లా నాయకులు వి రవీందర్ రెడ్డి ,జి శ్రీనివాస్ రెడ్డి, జి .రాజు ,పి రవీందర్ రెడ్డి, డి గంగారెడ్డి ,పి .రాజయ్య, జై లింగారెడ్డి ,ఎస్ .సుధాకర్ రెడ్డి ఎస్ సంపత్ రెడ్డి ,తిరుమలేష్ ,వి సాయిరెడ్డి ,ఎన్ నరేందర్ రెడ్డి ,వి మల్లారెడ్డి, బి విద్యాసాగర్ రెడ్డి ,పున్న భూపతి వెంకటరెడ్డి, ఎస్ రాజిరెడ్డి ,మొదలగు వారు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీ ప్రకారం బీడీ కార్మికులకు జీవన భృతిని అమలు చేయాలి

## ఈపీఎఫ్ కార్మికులకు ఇచ్చే పెన్షన్ 9వేల కు పెంచాలి

## తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ డిమాండ్

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**
తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ అనుబంధం) ఆధ్వర్యంలో కోట గల్లి యూనియన్ ఆఫీస్ లో జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి. రాజేశ్వర్, ఎం. వెంకటి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన 100 రోజుల లోనే బీడీ కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా జీవనభృతిని ఇస్తానని జీవన భృతి రానివారికి అందరికీ చేయూత పథకం కింద నెలకు 4 వేలు ఇస్తానని హామీ ఇచ్చి 20 నెలలు గడుస్తున్నా మాట నిలబెట్టుకోకపోవడం బీడీ కార్మికులను మోసం చేయడమేనన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల లోపు బీడీ కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం కట్ ఆఫ్ డేట్ ను తొలగించి ఎలాంటి ఆంక్షలు లేకుండా బీడీలు చేసే ప్రతి ఒక్కరికి జీవనభృతిని ఇవ్వాలని, రూ. 2000లు జీవన భృతి ఇవ్వాలని, కార్మికులందరికీ చేయూత పథకం కింద రూ. 4000ల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈపీఎఫ్ కార్మికులకు అందరికీ రాజీనామాలు చేసిన తర్వాత ఇచ్చే పెన్షన్ తొమ్మిది వేల రూపాయలు పెంచి ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో స్థానిక సంస్థల ఎన్నికలలో కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. నరేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు బి. మల్లేష్, జిల్లా



సహాయ కార్యదర్శి డి. కిషన్. జిల్లా కోశాధికారి యూ. లాలయ్య, జిల్లా కమిటీ సభ్యులు, వసంత, సంఘం లక్ష్మి, అంజమ్మ, కుమ్మరి లక్ష్మి, ఇంతియాజ్, సాయి రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వసతి గృహం సర్వే




**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / వర్ని**
భారత్ ఐక్య విద్యార్థి ఫెడరేషన్ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వర్ని మండలంలోనీ ఎస్సీ బాలుర హాస్టల్ నందు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పోషమైన మహేష్ మాట్లాడుతూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్స్ సర్వేలో భాగంగా వర్ని మండలంలోని ఎస్సీ బాలుర హాస్టల్ విద్యార్థులతో మౌలిక సౌకర్యాలు, ఇతర సమస్యలను గురించి తెలుసుకోవడం జరిగిందన్నారు. అలాగే నూతన భవనం ఉన్నప్పటికీ అదనపు గదులు ఉంటే విద్యార్థుల సంఖ్యను పెంచుకోవచ్చని, దానితోపాటు చుట్టూ ఉన్న ప్రహరీ గోడ, శిథిలా వ్యవస్థలో ఉన్న పాత భవనాన్ని తొలగించి వాటి స్థానాలలో నూతన భవనాన్ని నిర్మించాలని అన్నారు. అలాగే హాస్టల్ విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పట్ల, ఉన్నత లక్ష్యాలను చేరుకోవడం కొరకు చదువు ప్రాముఖ్యత, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పలు అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. అలాగే నూతన హాస్టల్ కమిటీ 13 మందితో ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా భగత్ సింగ్ జీవిత స్ఫూర్తితో విద్యారంగా సమస్యల పరిష్కారానికై పనిచేస్తున్న యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ యూనిట్ కమిటీగా ఎన్నికైన విద్యార్థులు అందరు కూడా విద్యారంగా సమస్యల పరిష్కారానికే జరిగే పోరాటంలో భాగస్వాములు కావాలని అలాగే భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి గణేష్ జిల్లా నాయకులు గోవింద్, బాబు రావు తదితరులు పాల్గొన్నారు.

# "సేవా గణపతికి కుంకుమార్చన"

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**
ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో నెలకోల్పిన సేవా గణపతికి ఆదివారం సామూహిక కుంకుమార్చన కార్యక్రమం సేవా గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. శాస్త్రోక్తంగా సేవా గణపతికి కుంకుమార్చన భక్తులచే నిర్వహింపచేసి అనంతరం కుంకుమార్చన చేయడం ద్వారా సిద్ధించే విశేష పుణ్య ఫలం, సమకూరే సౌభాగ్య సంపదల గురించి పురోహితులు వివరించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుమంగళులు, ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ఒలంపిక్స్ లక్ష్యంగా ముందుకు సాగాలి

## జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**
బాల బాలికలు, యువత ఒలంపిక్స్ లక్ష్యంతో ముందుకు పోవాలని జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. స్థానిక కలెక్టర్ మైదానంలో మేజర్ ధ్యాన్చంద్ జయంతి ఉత్సవాల ముగింపు వేడుకలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడాకారులను గౌరవ వందనం స్వీకరించి క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చందు భారత హాకీ జట్టుకు విశిష్ట సేవలందించి ఒలంపిక్స్ లో భారత్ కు బంగారు పతకాలు అందించారని అన్నారు. ఈ సందర్భంగా క్రీడా రంగానికి విశిష్ట సేవలు అందించిన వ్యాయామ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి పవన్ కుమార్, బాస్కెట్బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు మంథని రాజేందర్ రెడ్డి, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్లు ఉమామహేశ్వర్ రెడ్డి, శంకర్, సురేందర్, బాక్సింగ్ శిక్షకులు సంసముద్దీన్, ఫిజికల్ డైరెక్టర్లు స్వామి, రమేష్, చిన్నయ్య, నగేష్, అజ్మత్ ఖాన్ పాల్గొన్నారు.



# ఆర్మూర్‌లో గణేష్ శోభాయాత్ర మార్గంలో ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమీషనర్



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**
ఆర్మూర్ పట్టణంలో జరగనున్న గణేష్ నిమజ్జన శోభాయాత్రకు సంబంధించి పోలీసు శాఖ సమగ్ర ఏర్పాట్లు చేపడుతోంది. ఈ క్రమంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య శోభాయాత్ర సాగబోయే ప్రధాన రూట్‌ను, రహదారి మరమ్మతు పనులు, గుండ్ల చెరువు చెరువు వద్ద ఉన్న నిమజ్జన ఘాట్‌లను స్వయంగా పరిశీలించారు. శోభాయాత్ర దారిలో కాంట్రాక్టర్లు చేపడుతున్న బారికేడింగ్ పనులు, రహదారి మరమ్మతు పనులు, పటిష్టమైన సెక్యూరిటీ ఏర్పాట్లను పరిశీలించారు. భక్తుల రాకపోకలు సజావుగా సాగేందుకు బారికేడ్లు సరిగా ఏర్పాటు కావాలని, వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులు వెంటనే మరమ్మతు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శోభాయాత్రలో భారీగా జనసమ్మర్థం ఏర్పడే ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించేలా ట్రాఫిక్ డైవర్షన్ ప్లాన్‌ను కఠినంగా అమలు చేయాలని, పలు కీలక జంక్షన్ల వద్ద ప్రత్యేక బృందాలను మోహరించాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ నిమజ్జన ఘాట్ వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో అక్కడ పటిష్టమైన బారికేడ్లు, లైటింగ్, డ్రాన్ ప్రూఫ్ జాకెట్లు, రక్షణ బృందాలు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో ఆర్మూర్ ఏసీపీ జె. వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్, మున్సిపల్ సిబ్బంది చందు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

TIMES OF VARTHA (01-09-2025)MAH_times of varha main (13-2).qxd 9/1/2025 6:46 AM Page 4



# పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని రైల్వే స్టేషన్ లో వందే భారత్ రైలుకు హాల్టింగ్ ఇప్పించినందుకు ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం బి వన్ వాటర్ నందు కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్, సేవాదళ్, ఎన్ఎస్యూఐ ఆధ్వర్యంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సోత్కు సుదర్శన్, మంద తిరుమల్ రెడ్డి, పట్టణ యువజన కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్, యువజన కాంగ్రెస్ చెన్నూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నేరటి వెంకటేష్ లు మాట్లాడుతూ, పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ మంచిర్యాల రైల్వే స్టేషన్లో వందే భారత్ రైలును ఆపడం కోసం ఆయన గత కొన్ని నెలల నుండి పార్లమెంట్ సమావేశాల్లో ఎన్నో సార్లు గళం వినిపించారని గుర్తు చేశారు. స్థానిక ప్రజల ఆకాంక్షను, పేద, మధ్యతరగతి కుటుంబాల అవసరాల దృష్ట్యా ఎంపీ వంశీకృష్ణ సెంట్రల్ రైల్వే తో పలుమార్లు చర్చలు జరిపారని, ఆయన కృషితోనే వందే భారత్ రైలును మంచిర్యాలలో హాల్టింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు శనివారం రైల్వే శాఖ జీవోను జారీ చేసిందన్నారు. నిత్యం ప్రజలతో మమేకమై, ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత గడ్డం కుటుంబానికి దక్కుతుందని కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం గడ్డం ఫ్యామిలీ తోనే సాధ్యమని తెలిపారు. ఎంపీ వంశీకృష్ణ ఎన్నికైన సంవత్సరన్నర కాలంలో నియోజకవర్గం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, రానున్న కాలంలో సైతం యువజన కాంగ్రెస్ నేతలంతా ఆయన వెంట నడుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు నేరువట్ల శ్రీనివాస్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఎండి హఫీజ్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కనకం రాజు, నాయకులు ఖలీల్, బండి శంకర్, మంకు రమేష్, ఎర్ర రాజు, తుంగపిండి విజయ్, వీరన్న, మహంత్ అర్జున్, సేవాదళ్ పట్టణ అధ్యక్షుడు సోత్కు ఉదయ్ కుమార్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మాయా తిరుపతి, ప్రధాన కార్యదర్శి బియ్యపు రవికిరణ్, మూడారపు శేఖర్, ధనుక్, రాజేష్, మహేష్, చోటు, సతీష్, కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్, సేవాదళ్, ఎన్ఎస్యూఐ నాయకులు, పాల్గొన్నారు.

## తెలంగాణ యువ ప్రో కబడ్డీలో శాతవాహన సైనిక్ జట్టు శుభారంభం

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**




తెలంగాణ రాష్ట్ర స్థాయి యువ ప్రో కబడ్డీ లీగ్ ఛాంపియన్షిప్ లో నిజామాబాద్ జిల్లాకు చెందిన శాతవాహన సైనిక్ జట్టు శుభారంభం పలికింది. హైదరాబాద్ లో జరుగుతున్న ఈ టోర్నమెంట్ లో మొదటి మ్యాచ్ లో అనంతగిరి హాక్స్ జట్టుపై శాతవాహన సైనిక్ జట్టు 30 - 44 పాయింట్ల తేడాతో ఘనవిజయం సాధించి శుభారంభం పలికింది. ఈ మ్యాచ్ కు సంబంధించిన వివరాలను శాతవాహన సైనిక్ జట్టుకు కోచ్ గా వ్యవహరిస్తున్న మీసాల ప్రశాంత్ వివరాలను అందజేశారు.

## జాతీయత భావాన్ని పెంపొందించేందుకే జాతీయ పతాకం ఆవిష్కరణ

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
ప్రజల్లో జాతీయత భావాన్ని పెంపొందించేందుకే అఖిలభారత కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ప్రతినెల చివరి ఆదివారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం ఆనవాయితీగా వస్తుందని కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు రహమాన్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని పాత బస్టాండ్ లో సేవాదళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ కార్యక్రమం కులమతాలకు అతీతంగా అందరూ కలిసి ఉండేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోత్కు సుదర్శన్, సేవా దళ్ పట్టణ అధ్యక్షుడు సోత్కు ఉదయ్ కుమార్, ఉపాధ్యక్షుడు ఆలం శంకర్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మాయ తిరుపతి యాదవ్, మైనార్టీ పట్టణ అధ్యక్షుడు జమీల్, ఉపాధ్యక్షుడు సుకూర్, కాంగ్రెస్ నాయకులు బండి శంకర్ గౌడ్, విజయ్, వీరన్న, రాయబారపు కిరణ్, మహేష్ లు పాల్గొన్నారు.



## యోగసన పోటీలలో శివలింగకు బంగారు పతకం..



**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**
యోగసన పోటీలలో జూనియర్ విభాగం లో బోధన్ పట్టణానికి చెందిన శివ లింగ బంగారు పతకాన్ని సాధించాడు. నిజామాబాద్ జిల్లా స్థాయి స్పోర్ట్స్ ఛాంపియన్ యోగసన క్రీడా సంఘాల ఆధ్వర్యంలో యోగ పోటీలు నిర్వహించారు. ఈ జూనియర్ విభాగం నిర్వహించిన పోటీలలో శివ లింగ పతకాన్ని సాధించాడు.

## ఉద్యోగ విరమణలో పాల్గొన్న ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



36సంవత్సరాలుఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించి ఎందరో విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపి వారికి మార్గదర్శకులుగా నిలిచి విద్యారంగంలో అంకితభావంతో సేవలు అందించి ఆదివారం ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా ఏశాల సత్య నారాయణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) బాన్సువాడ ఉద్యోగ విరమణ కార్యక్రమం ఆదివారం శ్రీనివాస గార్డెన్లోజరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, నాయకులు ఎజాస్, గోపాల్ రెడ్డి, నార్ల సురేష్, నార్ల రవీందర్, అలిమొద్దీన్ బాబా, యండి. దావూద్, బోడ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమత్తు పనులు పూర్తి.. రాకపోకలకు అడ్డంకులు తొలగింపులిలి



**టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ:**
బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం కూనిపూర్ వెంకటేశ్వర క్యాంపు వద్ద భారీ వర్షాల కారణంగా రోడ్డు తెగిపోవడంతో రెండు రోజులుగా రాకపోకలు నిలిచిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న మాజీ డీసీసీబీ ఛైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పోచారం భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు డాక్టర్ కూనిపూర్ రాజారెడ్డి (పిసిసి డెలిగేట్), సొసైటీ మాజీ ఛైర్మన్ కృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి పర్యవేక్షణలో రోడ్డు మరమత్తు పనులు శనివారం చురుగ్గా చేపట్టారు. ఆదివారం పనులు పూర్తవడంతో జాకొర - జలాల్‌పూర్ మధ్య రాకపోకలు పునరుద్ధరించబడ్డాయి. గ్రామ ఉప సర్పంచ్ గోపి, రామచందర్, చావ రాంబాబు, కృష్ణ, సత్తిబాబు, రాజారావు, శ్రీహర్షతో పాటు గ్రామస్తులు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## బిపియం ఇంటిలో పెన్షన్ డబ్బులు చోరీ

**టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్**
మాక్లూర్ మండల మామిడిపల్లి బ్రాంచ్ పోస్ట్ మెన్ (బిపియం) నరేంద్ర, నిజామాబాద్ పోస్ట్ ఆఫీస్ నుండి 8 లక్షల రూపాయలు శనివారం పెన్షన్ దారులకు పంచాటాని తెచ్చి ఇంటిలో ఉంచుకగా, గుర్తు తెలియని వ్యక్తి నేను ఓ బిపియం స్నేహితుడునని,వేరేపనిమీద ఇక్కడికి వచ్చానని, నాకు ఇంటిలో రాత్రికి ఆశ్రయం క్షల్పించాలి కోరగా అతని మాటలు నమ్మి రాత్రికి తన ఉంటున్న అద్దె ఇంటిలో ఆశ్రమం కల్పించగా,ఆ వ్యక్తి రాత్రికి రాత్రి 8 లక్షల పెన్షన్ సొమ్ము దొంగిలించి ఎత్తుకెళ్ళాడని, నరేంద్ర మాక్లూర్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాపు చేస్తున్నామని మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్ తెలిపారు.

## గెలుపు లక్ష్యంగా ముందుకు వెళ్లాలి

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి...

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



పంచాయతీ ఎన్నికల తో పాటు ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త ముందుకు వెళ్లాలని మహమ్మద్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి గారు కోరారు. ఆదివారం మహమ్మద్ నగర్ మండల కేంద్రంలోని సొసైటీ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యవర్గ స భ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వ హించారు. పార్టీ అధిష్టానం, స్థానిక శాసనసభ్యులు తోట లక్ష్మీకాంత రావు సార్ ఆదేశానుసారం ప్రతి ఒక్క కార్యకర్త తో పాటు నాయకు లు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం త మ వంతు కృషి చేయాలి అన్నారు. మనఅందరం కలిసికట్టుగా పనిచేస్తే విజయ డంక మోగిస్తామని అన్నా రు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రమేష్ యాదవ్, లోక్య నాయక్, సవాయి సింగ్, నాగభూషణం గౌడ్, ఆకాష్, గొట్టం నరసింహులు, ఇష్తాకర్ , కాలిక్ ,తాటిపల్లి సరస్వతి, 13 గ్రామ పంచాయతీల గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన స్థలాన్ని పరిశీలించిన కమిషనర్, సిఐ..



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో కల్కి చెరువు కట్ట వద్ద నిర్వహించే గణేష్ నిమజ్జనం స్థలాన్ని ఆదివారం బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, టౌన్ సిఐ అశోక్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ నిమజ్జన ప్రక్రియ లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సాఫీగా జరగాలని సిబ్బందికి సూచనలు చేశారు. వారి వెంట మునిసిపల్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, తదితరులు, ఉన్నారు.

## వరద బాధితులను, పంట నష్టాన్ని పరిశీలించిన మాజీ ఎంపీ బీబీ పాటిల్...

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండలంలో గల కల్లూరు గ్రామం పాత పోతంగల్, సిరిపూర్ ,అంగర్గా వరద బాధితులని ఆదివారం పరామర్శించి, పంట పొలాలను పరిశీలించిన మాజీ ఎంపీ బీబీ పటేల్,ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్, గార్గే శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు పైడిమల్ లక్ష్మీనారాయణ గుప్తా, జిల్లా ఉపాధ్యక్షులు దొరబాబు , అసెంబ్లీ కన్వీనర్ గుడు గుట్ల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ సున్నం సాయిలు,రుద్రూర్ మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ,కోటగిరి మండల అధ్యక్షులు నవీన్, పోతంగల్ మండల అధ్యక్షులు, బీర్కూరు మండల అధ్యక్షులు, వర్ని మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు ప్రకాష్ పటేల్, కృష్ణంరాజు, సంజుమహారాజ్, గజ్జి పటేల్,విజయ్ పాటిల్ , హరి పటేల్, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## బాయిజమ్మ గణేష్ మండపం వద్ద మహా అన్నదానం

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే రడగంబాల బస్తీలో గల సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ భవన్ వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ఆదివారం మహా అన్నదానం నిర్వహించారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరిల ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ట్రస్టు ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా గణపతి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతుండగా, ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారికి విభిన్నమైన వివిధ ప్రసాదాలను సమర్పించారు. ఈ సందర్భంగా బాయిజమ్మ సాయి సేవా ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్, రాజేశ్వరి లు మాట్లాడుతూ, తమ ట్రస్టు ఆధ్వర్యంలో ఏటా గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే నవరాత్రి ఉత్సవాలలో మహా అన్నదానాన్ని ఏర్పాటు చేస్తున్నామని, ఈకార్యక్రమంలో ట్రస్ట్ సేవకులు, సాయి భక్తులు పాల్గొని విజయవంతం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్- రాజేశ్వరి, బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, బిఆర్ఎస్ నాయకులు కాంపెల్లి కవిత రాజం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రొడ్డ శారద, కాంగ్రెస్ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు రామగిరి మహేష్ , గద్దల కుమార్ , కడపక శంకర్ , సిరికొండ మహేందర్, మాల సంఘం రాష్ట్ర నాయకులు కుంభాల రాజేష్, ఇతర పట్టణ ప్రముఖ నాయకులు , దక్షిణ మధ్య రైల్వే బెల్లంపల్లి రైల్వే ఏఎస్ఐ మోహన్ రాథోడ్, బెల్లంపల్లి 2టౌన్ ఎస్ఐ కిరణ్ కుమార్, రైల్వే అధికారులు, సిబ్బంది, బీసీ సంఘం నాయకులు కొదిరిపాక సత్యనారాయణ సేవకులు, భక్తులు, రాజకీయ ప్రముఖులు, బస్తీ ప్రజలు, ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు, సేవకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నిర్వాహకులు దాతలకు, పోలీసు సిబ్బందికి, ప్రభుత్వ ఎలక్ట్రికల్స్ సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు, భక్తులకు ధన్యవాదాలు తెలియజేశారు.

### అన్నదానం చేద్దాం రండి

బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం, అన్నదానంతో తృప్తి పరుద్దాం అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలుడాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని, త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ లని తెలిపారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
01-09-2025
5

# మతోన్మాద పాసిజంపై ప్రగతిశీల ఉద్యమాలు నిర్వహించాలి

**పిడిఎస్యూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ప్రదీప్ కుమార్**

**రెండో రోజు సైతం కొనసాగిన పిడిఎస్యూ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు**




**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
మతోన్మాద పాసిజానికి వ్యతిరేకంగా విద్యార్థులు ప్రగతిశీల ఉద్యమాలు నిర్వహించాలి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యూ) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు బి ప్రదీప్ కుమార్ పిలుపునిచ్చారు. పిడిఎస్యూ రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని మార్క్స్ భవన్ లో రాష్ట్ర విద్యా,వైజ్ఞానిక,రాజకీయ శిక్షణ తరగతులు రెండవ రోజు సైతం కొనసాగాయి. ఈ సందర్భంగా మతం పాసిజం అంశం పైన పిడిఎస్యు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు బి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ, దేశంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల పైన మతం పేరుతో దాడులకు పూనుకుందని ఆరోపించారు. ప్రధానంగా విద్యారంగాన్ని ఎంచుకొని తమ గుప్పెట్లో పెట్టుకోవడం కోసం అనేక రకాల మార్పులు చేసేందుకు నూతన జాతీయ విద్యా విధానం 2020 విద్యార్థులను తిరోగమనలోకి తీసుకెళ్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం యుజిసి ముసాయిదా తీసుకొచ్చి, దీనితో దేశంలో ఉన్న అన్ని యూనివర్సిటీల్లో వారి భావజాల వ్యాప్తిని పెంపొందించుకోవడం కోసం వారికి అనుకూలమైనటువంటి వారిని ప్రొఫెసర్లుగా నియమిస్తున్నారని ఆరోపించారు. భారత రాజ్యాంగాని తుంగలో తొక్కుతూ, ఈ దేశంలో కాలం చెల్లినటువంటి మనుధర్మ శాస్త్రాన్ని తీసుకురావడానికి వారి ప్రయత్నాలను ప్రజల పైన రుద్దుతున్నారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఒకే దేశం, ఒకే మతం అంటూ ఈ దేశంలో నివసిస్తే హిందువులై ఉండాలని, ఉన్నవారు కచ్చితంగా హిందీ మాట్లాడవలసిందే అనే వాదనను ముందుకు తీసుకొస్తున్నారని ఆరోపించారు. మరోపక్క దళితులపై దాడులను తీవ్రతరం చేశారని, పెద్దకూర తింటున్నారనే సాకుతో దళిత ప్రజలపై దాడులు చేస్తున్నారని తెలిపారు. ఈ దేశంలో అనేక జాతులు,అనేక మతాలవారు విభిన్న సాంప్రదాయ,ఆచార పద్ధతులు ఉన్నాయని, వీరి జీవన విధానంపై,ఆహార అలవాట్లపై ఆంక్షలు విధించడం అంటే మతోన్మాద పాసిజాన్ని పెంచి పోషించడమే ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని తెలిపారు. భారతదేశమంటే భిన్నత్వంలో ఏకత్వం కలిగి ఉంటుందని, అన్ని మతాలకు సమానమైన గౌరవాన్ని ఇవ్వాలి కానీ హిందుత్వ పేరుతో ఒక మతం పై మరొక మతం చేస్తున్న బలవంతమైనటువంటి దాడులను ఖండించవలసినటువంటి బాధ్యత నేటి తరం విద్యార్థులకు ఉందని గుర్తు చేశారు. బీజేపీ ప్రభుత్వం తీసుకొస్తున్న పాసిజానికి వ్యతిరేకంగా ప్రగతిశీల పోరాటాలను విద్యార్థులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్వి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు, జాతీయ నాయకులు పి మహేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోనగిరి, డి శ్రీకాంత్, మధు, జన్నారపు రాజేశ్వర్, పోలబోయిన కిరణ్ మంద నవీన్, రాష్ట్ర సహాయ కార్యదర్శు లు గౌతమ్ కుమార్, జగ్గంపుల తిరుపతి,గోకినపల్లి మస్తాన్, గుర్రం అజయ్,డి ప్రణయ్,కే శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రెడ్డి చరణ్, రాష్ట్ర నాయకులు, విద్యార్థి ప్రతినిధులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి యువత ఆర్థిక సాయం

**కాంగ్రెస్ యువజన నాయకులు శశికాంత్ యువసేన ఆధ్వర్యంలో**

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



చేతికొచ్చినకొడుకుఅనారోగ్యంతో మృతి చెందడం పట్ల మల్లేష్ కుటుంబం తీవ్ర ఆందోళనకు గురై. కనిపించి తమకు అండగా ఉంటాడని ఆశించిన కుమారుడు అనారోగ్యంతో మృతి చెందడం పట్ల బీర్కూర్ గ్రామం చెందిన మల్లేష్ కుటుంబం శోక సంద్రంలో మునిగిపోయారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆ విద్యార్థికి క్రాంతి వైద్య సేవలు కోసం శశికాంత్ యువసేన 46 వేల రూపాయల సహాయం అందించడానికి సిద్ధం కాగా. చికిత్స పొందుతూ క్రాంతి అనే విద్యార్థి మృతి చెందాడు. ఆయన కుటుంబాన్ని ఆదుకోవడానికి శశికాంత్ యువ సైన్యం ముందుకు వచ్చి ఆదివారం 46 వేల రూపాయల ఆర్థిక సాయం మృతి చెందిన విద్యార్థి క్రాంతి తండ్రి జూకంటి మల్లేష్ అందజేశారు. ఎవరు ఆపదలో ఉన్న తమ యువ సైన్యం ముందంజలో ఉంటుందని యువసేన నాయకుడు శశికాంత్ వెల్లడించారు.

# అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండల్ బరంగేడిగి గ్రామంలో మొన్న కురిసినటువంటి అకాల వర్షానికి దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి, వారికి అండగా ఉంటానని చెప్పిన మాజీ శాసనసభ్యులు, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీ ఏనుగు రవీందర్ రెడ్డి. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

# వరద ముంపును జాతీయ విపత్తుగా గుర్తించకపోవడం సిగ్గుచేటు

**వరద సహాయ చర్యలకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి**

**ముంపు బాధితులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి**

**సిపిఎం నాయకులు సంకె రవి, బోడెంకి చందు**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
వరద ముంపును కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా గుర్తించకపోవడం సిగ్గుచేటు అని, వరద సహాయ చర్యలకు వెంటనే కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోడెంకి చందు లు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లాలోని చెన్నూరు పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల మూలంగా జిల్లాలోని చెన్నూర్, కోటపల్లి,వేమనపల్లి భీమారం,జైపూర్ ప్రాంతాలలో తీవ్రమైన నష్టం జరిగిందని, ప్రాణహిత,గోదావరి నదుల ఉధృతి మూలంగా పత్తి,వరి పంటలు ధ్వంసం కావడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా రోడ్లు, కల్వర్టులు, రోడ్ డ్యాంలు ధ్వంసమై ప్రజా రవాణా సౌకర్యాలు దెబ్బతిన్నాయన్నారు. ఎక్కడికక్కడ పారిశుద్ధ్య సమస్య ఏర్పడి, విష జ్వరాలు విజృంభిస్తూ ప్రజల అనారోగ్యాల పాలౌతున్నారని తెలిపారు. వీటి పైన ప్రభుత్వం,అధికారులు తగు చర్యలు చేపట్టడంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. వరద ముంపులో తీవ్రంగా నష్టం జరిగినా కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం జాతీయ విపత్తుగా గుర్తించక పోవడం సిగ్గు చేటు అని తెలిపారు. పత్తి,వరి పంటలకు ఎకరాకు 50 వేల రూపాయలు, మిగితా పంటలకు ఎకరానికి 30 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రవాణా సౌకర్యాన్ని మెరుగు పరచాలని, విష జ్వారాలను అరికట్టాలని కోరారు. గత పది రోజులకు పైగా నుంచి కురుస్తున్న భారీ వర్షాల వచ్చిన నష్టాన్ని పుడ్చడానికి ప్రభుత్వం, అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాల్సింది, పోయి కంటి తుడుపు చర్యలతో కాలం వెళ్లదీస్తున్నారని, దీని మూలంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం, అధికారులు స్పందించి, తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు సామల ఉమారాణి,ఏరియా నాయకులు నాగజ్యోతి,రేణుక రమాదేవి, సత్యం,పాయిరాల రాములు లు పాల్గొన్నారు.



# రాజిరెడ్డి కుటుంబ సభ్యులకు అండగా ఉంటా

**కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం**

**వర్ధన్నపేట,ఆగస్టు31,టైమ్స్ఆఫ్ వార్త:**



ఇటీవల మృతి చెందిన పింగిలి రాజిరెడ్డి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని కేంద్ర ఖాదీ, చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం అన్నారు. వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన పింగళి రాజిరెడ్డి ఇటీవల మృతి చెందాడు. ఆదివారం ఆయన దశదినకర్మ కార్యక్రమానికి కేంద్ర ఖాదీ, చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ముఖ్యఅతిథిగా హాజరై, రాజిరెడ్డి చిత్ర పటానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పింగళి రమేష్ రెడ్డి, ద్రోపతి శ్రీనివాస్ రెడ్డి, లెక్కల వాసుదేవ రెడ్డి, కరిమిళ్ల సంపత్ రావు, జెన్నపురెడ్డి దేవేందర్ రెడ్డి, ప్రభాకర్, ఎల్లగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం...!

**తహసిల్దార్ సంపత్ కుమార్**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధిటైమ్స్ ఆఫ్ వార్త**
అన్నం పరబ్రహ్మ స్వరూపం అని చిన్నగూడూరు మండల తహసిల్దార్ సంపత్ కుమార్ అన్నారు. శనివారం చిన్నగూడూరు మండల కేంద్రంలోని దాశరధి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసిల్దార్ సంపత్ కుమార్ పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వినాయక మండపం వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కల్లా అన్నదానం మహా గొప్పదని అన్నదానం మహాదానమన్నారు గణేష్ మండపం వద్ద అన్నదానం చేయడంతో ప్రజల మధ్య ఆధ్యాత్మికత పెంపొందుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాశరధి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీరంగం మోహన్, ఇరుకుల సంపత్ కుమార్, దాసరి శ్రీనివాస్, ఇరుకుల రమేష్,శేఖర్, హరి ప్రసాద్, మొగులగాని చిట్టి, మంచాల గౌరీ శంకర్, ఆవుల ఉపేందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వెలగని విద్యుత్ దీపాలు

**టైమ్స్ ఆఫ్ వార్త -బిక్కనూర్**



భిక్కనూరు పట్టణ కేంద్రంలో పట్టణ అభివృద్ధి లో భాగంగా భారీ ఎత్తున ఖర్చు చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. కానీ అది మున్నాళ్ళే ముచ్చటే అవుతుంది నిర్వహణ లోపం స్పష్టంగా కనిపిస్తుంది. సిద్దరమేశ్వర కమాన్ వద్ద ఏర్పాటు చేసినటువంటి ఎల్ఈడి స్ట్రీట్ లైట్స్ దాదాపు నెల నుండి పనిచేయడం లేదు వాటిని పట్టించుకునే నాధుడే లేడు. సిద్ధ రామేశ్వర ఆలయానికి శ్రావణమాసంలో భక్తుల తాకిడి పెద్ద మొత్తంలో పెరిగింది తదనంతరం భక్తులు చాలామంది వస్తున్నారు. రాత్రిపూట వచ్చే వాళ్ళకి లైట్స్ లేకపోవడంతో రూట్ తెలియక ఇబ్బంది పడుతున్నారు. బ్యాంకులు వివిధ షాపులు కొత్తగా ఏర్పడి సిద్ధ రామేశ్వర కమాన్ నిత్యం జనాలతో రద్దీగా ఉంటుంది. లైట్స్ లేకపోవడంతో చిమ్మ చీకటి అలుముకుంది. అధికారులు తొందరగా స్పందించి స్ట్రీట్ లైట్స్ ని పునరుద్ధరించాలని ప్రజలు కోరుకుంటున్నారు.



# సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు అందజేయాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
రాష్ట్రంలోని సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాక్స్యూరియా, సోడా మింట, పెంటేడ్స్ తదితర మందులను ఉచితంగా అందజేయాలని రాష్ట్ర ప్రిన్సిపాల్ అండ్ ఫ్యామిలీ హెల్త్ కార్యదర్శిని తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ ఆదివారం ప్రకటనలో కోరారు. రాష్ట్రంలో సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు సుమారు 10 నుండి 12 వేల మంది ఉన్నారని, ఈ వ్యాధి జన్యుపరంగా వంశపారంపర్యంగా వచ్చే దీర్ఘకాలిక వ్యాధి అని, ఈ వ్యాధిగ్రస్తులు జీవితాంతం మందులు వాడాలని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు ఏ విధంగా ఉచితంగా మందులు అందిస్తుందో, అదే విధంగా సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు అందించాలన్నారు. ఈ మందులను రాష్ట్రంలోని ప్రతి జిల్లా ఆసుపత్రులు, పిహెచ్సిలలో అందుబాటులో ఉంచాలని, ఆశా వర్కర్లతో గ్రామాలలో ఉన్న సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు అందేలా చూడాలని, ఇది నిరంతర ప్రక్రియగా చేపట్టాలని కోరారు. ఈ వ్యాధి ఆదివాసి గిరిజన జిల్లాలో అధికంగా ఉందని, రాష్ట్రవ్యాప్తంగా మందులను సరఫరా చేయాలన్నారు.



# కౌసల్య భౌతిక కాయానికి నివాళులు

**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**



చింతకాని గ్రామంలో కాలం గడిచినటువంటి గనగనబోయిన కౌసల్య భౌతిక కాయానికి నివాళులు అర్పించడానికి విచ్చేసినటువంటి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మడపల్లి భాస్కర రావు , అలాగే చింతకాని గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్.కె మజీద్ , మైనార్టీ అధ్యక్షులు మండల నాయకులు కాసిం , చెన్నకేశవ స్వామి గుడి కమిటీ సభ్యులు సిపిఎం నాయకులు దేశ భజన ఉపేందర్,గడ్డం కోటేశ్వరరావు , మత్స్యశాఖ అధ్యక్షులు జలగనబోయిన కృష్ణ , కొమ్మినేని రామారావు , వెంకట్ నారాయణ , తూము తిరపయ్య , ముఖ్య నాయకులు నివాళులుఅర్పించడం జరిగినది.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
01-09-2025
6

# సైబర్ మోసాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**రామకృష్ణాపూర్ ఎస్ఐ జి రాజశేఖర్**




**టైమ్స్ ఆఫ్ వార్త మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
సమాజంలో ఇటీవల కాలంలో సైబర్ మోసాలు అధికమయ్యాయని, సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లాలోని రామకృష్ణాపూర్ ఎస్ఐ జి రాజశేఖర్ ఆదివారం ప్రకటనలో తెలిపారు.రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో యువకుడు సైబర్ మోసానికి గురై 70 వేల రూపాయలు నష్టపోయారని తెలిపారు. రామకృష్ణాపూర్ పోలీస్టేషన్ పరిధిలోని ఆదిల్ పేట్ గ్రామానికి చెందిన బాధితుడికి అతని వాట్సాప్ లో వర్క్ ఇండియా అనే పేరుతో ఒక మెసేజ్ వచ్చిందని, అందులో పార్ట్ టైం జాబ్ ఆఫర్ ఉందన్నారు.వారిచే పంపిన లింక్ ద్వారా రివ్యూస్ ఇవ్వాలనీ, వాటి స్క్రీన్ షాట్ తీసి పంపితే రోజుకు 3 వేల రూపాయల నుంచి 6 వేల రూపాయల వరకు సంపాదించవచ్చునని తెలిపారు. దానిని నమ్మిన బాధితుడు మొదటగా వారు 1500 రూపాయలు పంపిన తరువాత, మెంబర్షిప్ అవసరం అని నమ్మించి, నాలుగు ట్రాన్సాక్షన్లలో మొత్తంగా 70 వేల రూపాయలు తీసుకున్నారు. తరువాత డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగినపుడు ఎటువంటి స్పందన లేకపోవడంతో మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు పోలీసులను సంప్రదించి, ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. సైబర్ మోసం బారిన పడకుండా ఉండేందుకు వ్యక్తిగత సమాచారాలు బ్యాంక్, ఓటిపి, లింకులు వంటివి ఎవరితోనూ పంచుకోవద్దని, ఆన్లైన్ లో ధృవీకరించని ఉద్యోగ ఆఫర్లు నమ్మవద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకూడదని సూచించారు. ఒకవేళ సైబర్ మోసానికి మోసపోతే వెంటనే 1930 నెంబర్‌కి కాల్ చేసి,www.cybercrime.gov.in వెబ్ సైట్ లో ఫిర్యాదు చేయాలన్నారు. పోలీసులు ప్రజల సహకారంతో ఇలాంటి మోసాలను అరికట్టేందుకు కృషి చేస్తున్నామని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# శ్రీశైలం 10 గేట్లు ఎత్తివేత

**ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలతోజలకళ**

**2,16,520 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల**



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలతో తెలుగు రాష్ట్రాల ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో జలకళను సంతరించుకుంటు న్నాయి. ఈ నేపథ్యంలో శ్రీశైలం ప్రాజెక్టుకు ఆదివారం ఒక్కసారిగా వరద ప్రవాహం పెరిగింది. దాంతో ప్రాజెక్టు 10 గేట్లు ఎత్తి 2,16,520 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ఇన్‌ఫ్లో 3.40 లక్షల క్యూసెక్కులు కాగా ఔట్ ఫ్లో 3.12 లక్షల క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 30 వేల క్యూసెక్కులు, ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,624 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 882.80 అడుగుల వరకు నీరు ఉంది. ఇక ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 203 టీఎంసీలుగా ఉంది. ఎగువ ప్రాంతం నుంచి వరద ఉధృతి ఉండటంతో మరికొన్ని గేట్లు ఎత్తే అవకాశాలున్నాయని అధికారులు తెలిపారు.

## కుల, మత, వర్ణ విభేదాలనేవి లేనిది క్రీడామైదానం

**బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్**

**రాష్ట్రస్థాయి కుంగ్ ఫూ కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ**




**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
కుల, మత, వర్ణ విభేదాలు అనేవి లేని ఏకైక మైదానం క్రీడా మైదానం అని బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ తెలిపారు. పట్టణంలోని సింగరేణి కమ్యూనిటీ హాల్లో ఆదివారం ఆర్గనైజర్ కె రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2వ తెలంగాణ రాష్ట్ర ఓపెన్ కుంగ్ ఫూ కరాటే పోటీలకు ఆయన పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, గ్రాండ్ మాస్టర్ కాంటేష్, అసిస్టెంట్ గ్రాండ్ మాస్టర్ హరికృష్ణ, కోచ్ జెట్టి కృష్ణ లతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసిపి ఏ రవికుమార్ మాట్లాడుతూ, ఏ వర్గంలో చూసినా కులం, మతం, వర్ణం, వర్గం పేరుతో నడుస్తున్నాయని, విభేదాలు అనే పదాన్ని మరిచి, అందరూ ఏకమై క్రీడారంగం వైపు ముందుకు సాగాలని సూచించారు. పిల్లలు మత్తు పదార్థాలు బానిస కాకుండా క్రీడా రంగాలపై ఆసక్తి చూపుతూ, భవిష్యత్తులో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ పోటీల్లో పట్టణానికి చెందిన విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచారు. మాస్ కోచ్ కృష్ణ సారధ్యంలో పలువురు విద్యార్థులు పోటీలో గెలుపొంది బహుమతులు సాధించారు. ఈ పోటీల్లో ప్రథమ స్థానంలో గెలుపొందిన విద్యార్థులు పెండ్యాల శ్రీకృతి, కే శాన్విత్ వర్మ, ఎం అద్విక్, వి తరుణ్ తేజ్, సమన్విత, విశ్వాని, వర్షిత్, సాయి, ద్వితీయ స్థాయిలో కార్తికేయ, విహాన్, శ్రీ వర్ధన్, విహాన్, అన్విత్, శశికాంత్, తృతీయ స్థానంలో లక్ష్మీనరసింహ, నవీన్ తేజ, విశ్వతేజ, రెస్వాంత్ వర్మ, హర్షిత్ లు విజేతలుగా నిలిచారు. గెలుపొందిన విజేతలకు అతిథులు బహుమతులు, ప్రశంస పత్రాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పాల్గొన్నారు.

## లక్ష రూపాయల కరెన్సీ నోట్లతో వినాయకుని అలంకరణ

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



పట్టణంలోని బాలాజీ స్వీట్ హౌస్ లో శనివారం కరెన్సీ నోట్లతో వినాయకునికి అలంకరణ చేశారు. ఈ సందర్భంగా షాప్ యజమాని అరసవల్లి బాలాజీ మాట్లాడుతూ, ప్రతి ఏటా వినాయక నవరాత్రి మహోత్సవాల్లో షాపులో వినాయకుని ప్రతిష్టించి, పూజించడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ఈ సంవత్సరం గణపతి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా లక్ష 8 వేల రూపాయలతో వినాయకుని అలంకరించి, పూజలు నిర్వహిస్తున్నామన్నారు. గణేష్ నవరాత్రుల్లో ఈ ఆ గణనాథుని పూజించడం వల్ల సుఖ సంతోషాలతో జీవిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాజీ కుటుంబ సభ్యులు, స్వీట్ హౌజ్ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## రైతులందరూ పంట నమోదును తప్పనిసరిగా చేయించుకోవాలి

**టైమ్స్ అఫ్ వార్త - చింతకాని**
చింతకాని మండలంలోని రైతులకు సోదరులకు తెలియజేయునది ఏమనగా ఈనెల 26వ తారీకు నుంచి పంట నమోదు కార్యక్రమం ప్రారంభించబడినది కావున రైతులందరూ కూడా తమ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి తమ యొక్క పంటను నమోదు చేయించుకోవాల్సిందిగా కోరుతున్నాము అదేవిధంగా ఈ సంవత్సరం డిజిటల్ క్రాప్ బుకింగ్ ద్వారా పంట నమోదు చేయడం జరుగుతుంది మరియు వరి, పెసర, పత్తి,మొదలగు పంటలను విక్రయించేటప్పుడు ఆన్లైన్ నమోదు తప్పనిసరి చేసినందున మరియు పంట నమోదు అనేది రైతు భరోసా కి తప్పనిసరి చేసినందున, రైతులందరూ కూడా పంట నమోదును తప్పనిసరిగా చేయించుకోవాలి. ఈ పంట నమోదు కార్యక్రమం అక్టోబర్ 25 లోపు చేయించుకోవాల్సిందిగా రైతు సోదరులును మండల వ్యవసాయ అధికారి సోములపల్లి మానస కోరినారు.



# గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల వైఫల్యంతోనే ప్రకటించని లాభాలు

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**




సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి, ప్రాతినిధ్య సంఘమైన ఐఎన్టియుసి సంఘాల వైఫల్యంతోనే సింగరేణి యాజమాన్యం ఆర్థిక సంవత్సరం గడిచి ఐదు నెలలు గడిచిన నేటికీ సంస్థకు వచ్చిన లాభాలను ప్రకటించలేదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ ఆరోపించారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యంతో పలు సమస్యలపై మాట్లాడమని గొప్పలు చెప్తున్న గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం నాయకులు యాజమాన్యం చేత గత ఆర్థిక సంవత్సరం గడిచి 5 నెలల గడిచినా లాభాలను ఎప్పటి వరకు ప్రకటింపచేస్తారో ఎందుకు కార్మికులకు చెప్పలేకపోతున్నారని ప్రశ్నించారు. ఎన్నికలు లేని కోల్ ఇండియాలో సెప్టెంబర్ లో పిఎల్ఆర్ దీపావళి బోనస్ పై చర్చ జరగనున్నదని, ఎన్నికలు జరిగినా సింగరేణిలో మాత్రం లాభాల ప్రకటనే లేదని ఆరోపించారు. సింగరేణిలో గెలిచిన సంఘాలు లాభాలను నిర్దిష్టమైన సమయానికి ప్రకటింపచేసేలా ఒప్పందం చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. క్యాడర్ స్కీం పదోన్నతులు సెప్టెంబర్ 1 నుండి ఇప్పిస్తున్నామని గొప్పలు చెబుతున్న గుర్తింపు సంఘం నాయకులు క్యాడర్ స్కీమ్ లు మార్చడానికి వేస్తామన్న కమిటీ గురించి, ఎన్-1 ప్లేడేల గురించి ఎందుకు మాట్లాడడం లేదన్నారు. సెప్టెంబర్ 1 నుండి యాక్టింగ్ పదోన్నతులు ఇవ్వాల్సి ఉండగా, గనులపై ఇప్పటివరకు ప్యానల్ లిస్టులు వేయలేదన్నారు. ఎన్నికల్లో గెలిచి సంవత్సరంన్నర గడిచిన మ్యానిఫెస్టోలో పెట్టిన పది లక్షల వడ్డీ లేని రుణాన్ని 20లక్షలకు పెంచుతామన్న హామీ, క్లరికల్ సిబ్బందికి కంప్యూటర్ అలవెన్స్ పెంపుదల, తెలంగాణ ఇంక్రిమెంట్ ను బేసిక్ లో కలపడం, సిహెచ్పి లలో డస్ట్ అలవెన్స్ పెంచడానికి గెలిచిన సంఘాల కృషి ఇంతవరకు వచ్చిందో తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు ధనిశెట్టి సురేష్, నామాని సురేష్, శరణ్,హరీష్ లు పాల్గొన్నారు.

## ప్రభుత్వం చెప్పేది ఆచరించేది వేరు

**సోమపోగు శ్యామ్ సుందర్**



**టైమ్స్ ఆఫ్ వార్త -చింతకాని**
మధిర నియోజకవర్గం స్వేరో కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా స్వేరో అధ్యక్షుడు సోమపోగు శ్యామ్ సుందర్ మాట్లాడుతూ "కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని ప్రభుత్వం చెప్పింది. కానీ రెండేళ్ల పాలనలో నిజంగా ఎంతమందిని కోటీశ్వరులుగా చేశారు? ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఎంతమంది కాంట్రాక్టులు ఇచ్చారు?" అని ప్రశ్నించారు. గురుకులాల్లో కాంట్రాక్ట్ విధానం తొలగించకపోవడం, కేబినెట్ మంత్రి పదవులు, కార్పొరేషన్ ఛైర్మన్ పదవుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు వాటా లేకపోవడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ విద్యకు కేవలం 7-8% బడ్జెట్, వైద్య రంగానికి 4% కేటాయించడం అన్యాయం అన్నారు. 42% బీసీ రిజర్వేషన్లకు పార్లమెంట్‌లో చట్టం చేయకుండా, బీసీ వాదంతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. "దేశాన్ని 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ఒక్క బీసీ, ఎస్సీ, ఎస్టీని ప్రధాని చేయలేకపోయింది" అని అన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు కన్నెపోగు రాజేష్, జిల్లా స్వేరోస్ కమిటీ ఈసీ మెంబర్ మోదుగు శివాజీ, మండల నాయకులు కొమ్ము రవి తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ విగ్రహాల దగ్గర అన్నదాన కార్యక్రమాలు

**టైమ్స్ అఫ్ వార్త చింతకాని**



మండలంలో గణేష్ విగ్రహాల దగ్గర భారీ అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు .అనేక చోట్ల లడ్డు వేల వేయడంతో పాటు సంస్కృతి కార్యక్రమాలు కూడానిర్వహిస్తున్నారు .ఆయా కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. నాగులవంచ బస్టాండ్ వద్ద జరిగిన కార్యక్రమంలో జొన్నలగడ్డ సమ్మిరెడ్డి ,స్వరూప దంపతులు పీటలపై కూర్చున్నారు .కార్యక్రమంలో బైపాస్ రోడ్డు బస్టాండ్ పరిసర ప్రాంత ప్రజలు ,భక్తులు పెద్ద సంఖ్యల హాజరైనారు.

## చౌటుప్పల్ 10వ వార్డులో మసనం శ్రీను దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం

**టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం:**



చౌటుప్పల్ మున్సిపాలిటీ 10వ వార్డ్ మారుతీ నగర్‌లోని పెరుమాండ్ల ఆంజనేయస్వామి దేవాలయం వద్ద శ్రీరామాంజనేయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మసనం శ్రీను -సంగీత దంపతులు ఈ కార్యక్రమానికి ధాతలుగా వ్యవహరించారు. ఇక 10వ వార్డులో జై శ్రీరామ్ యూత్‌కు రూ.70 వేల విలువైన ట్రాలీ, శివాజీ నగర్ హనుమాన్ యూత్ అసోసియేషన్ గణపతికి రూ.35 వేల డీజే బాక్సులు అందజేశారు. న్యూ గణేష్ యూత్‌కి విగ్రహం, బిసి కాలనీ శ్రీ గణేష్ యూత్‌కి శోభాయాత్ర కోసం ట్రాలీని సమకూర్చారు. మున్సిపాలిటీ పరిధిలోని ఇతర యూత్ అసోసియేషన్లకు అన్నదానానికి బియ్యం అందించారు. "మసనం శ్రీను కుటుంబానికి వరసిద్ధి వినాయకుని ఆశీస్సులు ఉండాలి. భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలి. మేమంతా మీ వెన్నంటి ఉంటాం" అని పదో వార్డు యూత్ సభ్యులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## టారిఫ్‌ల వివాదం.. అమెరికాకు భారత్ షాక్

న్యూఢిల్లీ: అమెరికా తెచ్చిన కొత్త నియమాల కారణంగా భారత్ అమెరికాకు మెయిల్ బుకింగ్స్‌లను ఆపేసింది. 100 డాలర్ల లోపు విలువ చేసే ఉత్తరాలు, డాక్యుమెంట్ల, కానుకలను బుక్‌చేయబోమని తపాలా సేవల శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు కూడా జారీచేసింది. 2020 జూలై 30 జారీచేసిన అమెరికా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ నం. 14324 మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ ఉత్తర్వు ఇదివరలో ఇచ్చిన 800 డాలర్ల మేరకు మినహాయింపును రద్దు చేసింది. జూలై 30న ట్రంప్ యంత్రంగం జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం ఆగస్టు 29వ తేదీ నుంచి 100 డాలర్లకుపైగా విలువున్న పార్శిళ్లపై అమెరికా కస్టమ్స్ సుంకాలు అమలులోకి వచ్చాయి. దీంతో అమెరికాకు పార్శిళ్ల బుకింగ్‌లను నిలిపేస్తున్నట్లు భారత తపాల శాఖ ప్రకటించింది. ఇదే కారణంతో ఇతర 25 దేశాలు కూడా అమెరికాకు పోస్టల్ సర్వీసులను నిలిపేశాయి.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
01-09-2025


# సింగరేణి గిరిజన ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**సింగరేణి గిరిజనుల సంక్షేమ సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు ధరావత్ పంతుల నాయక్**

**సంఘం ఏరియా నూతన కమిటీ ఎన్నిక**

**ఏరియా అధ్యక్షులుగా రాము నాయక్**



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
సింగరేణిలో పనిచేస్తున్న గిరిజన ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తామని సింగరేణి గిరిజనుల సంక్షేమ సంఘం 7856/2001 కేంద్ర కమిటీ అధ్యక్షుడు ధారావత్ పంతుల నాయక్ తెలిపారు. పట్టణం లోని సిఈఆర్ క్లబ్లో సంఘ సమీక్ష సమావేశం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు ధారావత్ పంతుల నాయక్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏరియాలోని గిరిజన సింగరేణి ఉద్యోగులు తమ సమస్యలు సంఘం దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సింగరేణి గిరిజన ఉద్యోగులు సమిష్టిగా ఉండి, దక్కవలసిన హక్కుల గురించి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా కొంతమంది కార్మికులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. ఏరియాలో క్వార్టర్లు, రోస్టర్ పాయింట్ ప్రకారం గిరిజన ఉద్యోగులకి దక్కవలసిన పదోన్నతుల, తదితర విషయాల గురించి చర్చించారు.

**ఏరియా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక**

ఈసమావేశంలో ఏరియా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం ఏరియా అధ్యక్షులుగా ఏరియా సివిల్ ఇంజనీర్ బానోత్ రాము నాయక్, గౌరవ అధ్యక్షులుగా వాంకుడోత్ దుప్ సింగ్, ఉపాధ్యక్షులుగా గుగులోత్ రాం బాబు, రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా ధారావత్ తిరుపతి , వర్కింగ్ ప్రెసిడెంట్ గా అశోక్ , ఆర్గనైజింగ్ కార్యదర్శిగా భూక్య ప్రవీణ్ , కోశాధికారిగా బాలకృష్ణ , సంయుక్త కార్య దర్శి గా భూక్యా రవి, కాసీపేట-2 గని సంఘం పిట్ కార్యదర్శిగా బోడ కాసీం, అసిస్టెంట్ పిట్ కార్యదర్శిగా భూక్యా అజయ్, కాసీపేట 1 గని పిట్ కార్యదర్శిగా బి రాజ్ కుమార్ అసిస్టెంట్ పిట్ కార్యదర్శిగా బాలాజీ, కేకే 5 గని పిట్ కార్యదర్శిగా ఆత్రం మారుతి, అసిస్టెంట్ పిట్ కార్య దర్శిగా గుగులోత్ రాజేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులను అభినందించారు. అనంతరం నూతన కేంద్ర కమిటీ సభ్యుల ను, ఏరియా కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం బెల్లంపల్లి రీజియన్ ఉపాధ్యక్షులు తారాచంద్ , బెల్లంపల్లి అధ్యక్షుడు వీరన్న, బెల్లంపల్లి రీజియన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి భూక్య పరశురాం, లైజన్ అధికారి గుగులోత్ బాబు జాదవ్ లు పాల్గొన్నారు.

# అమ్మోరు తోట కాలనీలో ప్రసన్న రాఘవేందర్ దంపతుల అన్నదానం

టైమ్స్ ఆఫ్ వార్త-ఇబ్రహీంపట్నం



యాచారం మండలం నందివనపర్తి గ్రామంలోని అమ్మోరు తోట కాలనీ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల భాగంగా గుండె ప్రసన్న రాఘవేందర్ దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, మూడేడ్ల వెంకటరెడ్డి హాజరై శాలువాలతో కాలనీవాసులచే సత్కరించబడ్డారు. "అన్ని దానాలలో అన్నదానం గొప్పది. భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకోవడం సంతోషకరం" అని వారు తెలిపారు. "ప్రజలందరూ దైవ సన్మార్గంలో నడిస్తే శాంతి, ముక్తి లభిస్తాయి. కులమతాలకు అతీతంగా వినాయక చవితి జరుపుకోవాలి" అని గుండె ప్రసన్న రాఘవేందర్ పిలుపు నిచ్చారు. ఆధ్యాత్మిక భావనతో మానసిక శక్తి పెరుగుతుందని, సేవాభావం అలవడుతుందని, గ్రామాల్లో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నెర్ర శ్రీశైలం, షాహిద్, భూపతి రామకృష్ణ, పెరుమల్ల విక్రమ్, వంశీ, శెట్టిమళ్ళ శ్రీకాంత్, శ్రీనాథ్, పంబాల మధుకర్, శివాజీ, తెలుగమళ్ళ రాజేందర్, ప్రశాంత్, కర్ణాకర్, శివ, అఖిల్ (మిట్టు), గుండె మధు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీల రిజర్వేషన్లకు ఆమోదం..

**మున్సిపల్, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లులకు ఆమోదం**

**బిల్లులను ప్రవేశపెట్టిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క**

**నాలుగు బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదించిన శాసనసభ**

హైదరాబాద్ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. తెలంగాణ స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతులకు (బీసీ) 42 శాతం రిజర్వేషన్లు కల్పించే కీలక సవరణ బిల్లులకు రాష్ట్ర అసెంబ్లీ ఆదివారం ఆమోదం తెలిపింది. తీవ్ర వాదోపవాదాల నడుమ తెలంగాణ మున్సిపాలిటీల (మూడవ సవరణ) బిల్లు-2025, తెలంగాణ పంచాయతీరాజ్ (మూడవ సవరణ) బిల్లు-2025లను సభ వాయిస్ ఓటు ద్వారా ఆమోదించింది. ఈ సందర్భంగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య మాటల యుద్ధం నడిచింది. ముందుగా మంత్రి సీతక్క పంచాయతీ రాజ్ లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. మున్సిపల్, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లులను తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. దీంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే అవకాశం ఉంది. మంత్రి సీతక్క ముందుగా మున్సిపల్, తర్వాత పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లులను సభలో ప్రవేశపెట్టగా సభ ఆమోదం తెలిపింది. అనంతరం వాటి గురించి చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ప్రసంగిస్తూ ఆర్థిక అసమానతలు తొలగాలంటే ఉపాధి కూడా ఉండాలని పేర్కొన్నారు. చిత్తశుద్ధి ఉండటం వల్లే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై బిల్లు తెచ్చామన్నారు. 2018లో పంచాయతీరాజ్ చట్టంలో 50 శాతం రిజర్వేషన్లపై సీలింగ్ పెట్టామని అన్నారు. ఏ రాష్ట్రంలో రిజర్వేషన్లపై సీలింగ్ విధిస్తూ చట్టాలు లేవని పేర్కొన్నారు. తెలంగాణలో ఉన్న సీలింగ్ను సవరించేందుకు మళ్లీ బిల్లు ప్రవేశపెట్టామని స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిన 50 శాతం సీలింగ్ను తొలగించే సవరణ కోసమే బిల్లు తీసుకువచ్చామన్నారు. ముందుగా తెలంగాణ పురపాలక చట్టం 2019 నిబంధన సవరణ బిల్లుపై చర్చ జరిగింది. చర్చ జరుగుతున్నందున ఆర్డినెన్స్ కుదరదని మంత్రి శ్రీధర్బాబు తెలిపారు. సెషన్స్ ఉన్నప్పుడు బిల్లు రూపంలో తీసుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుల సీపెక్స్ సర్వే చేపట్టిందని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ల సిఫారసుకు చర్యలు చేపట్టామన్నారు.

**నాలుగు బిల్లులకు శాసనసభలో ఆమోదం:**

మున్సిపల్ చట్ట సవరణ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. అలాగే పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లు, అల్లోపతిక్ ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్స్ బిల్లు, ఇస్నాపూర్ మున్సిపాలిటీ విస్తరణ బిల్లు, ఇంద్రేశం, జిన్నారం మున్సిపాలిటీల ఏర్పాటు బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది.

# వర్ధన్నపేటలో ఘనంగా గణపతి ఉత్సవాలు

**స్వామివారికి అగ్నిహెూమం పూజలు నిర్వహించిన గడ్డం సంతోష్**

వర్ధన్నపేట,ఆగస్టు31,టైమ్స్ఆఫ్ వార్త:



వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని 2వ వార్డ్ లో ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులలో భాగంగా 5వ రోజుని పురస్కరించుకొని ఆదివారం గడ్డం సంతోష్-మమత దంపతులు గణనాధుని అగ్నిహెూమం పూజలు నిర్వహించారు. గణనాధుడు ప్రజలకి సకల సంపదలు, అష్టైశ్వర్యాలు, పాడి పంటలు కలిగి, పట్టణం సిరిసంపదలతో వర్ధిల్లాలని స్వామివారికి అగ్నిహెూమం నిర్వహించారు. పురోహితులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మమత-సంతోష్ దంపతులను, ప్రజలను ఆశీర్వదించారు. గడ్డం మమత-సంతోష్ దంపతులు గత కొన్ని సంవత్సరాలుగా ఈ పూజలు నిర్వహిస్తూ, మహా అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడ్డం యాదగిరి-కొమురమ్మ, కోమాండ్ల వెంకట్ రెడ్డి-ప్రభావతి, మాజీ ఎంపిటిసి గుజ్జ వీరన్న-పద్మ, తోట సాయి, రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద మల్లారెడ్డిలో అన్నదానంలో పాల్గొన్న ఎస్సై ఆంజనేయులు

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



బిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో భీమ్ దళ ఫ్రెండ్స్ యూత్, ఆధ్వర్యంలో అన్నదానంకార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై ఆంజనేయులు, ఎస్సై2 నరేందర్,వినాయకుని విగ్రహం వద్ద పూజలు చేసి అనంతరం అన్నదానంకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సొసైటీ చైర్మన్ బాలగోని రాజా గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ టెంట్ హౌస్ స్వామి, మాజీ ఎంపిటిసి సభ్యుడు కోడూరు సాయ గౌడ్, మాజీ ఉప సర్పంచ్, వడ్ల బ్రహ్మచారి, భీమ్ దళ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో అన్నదానంకార్యక్రమంలో పాల్గొన్నారు. విగ్రహ దాత టెంట్ హౌస్ స్వామి, పులిగోరు దాతగోల్కొండ స్వామి, అన్నదాత రావుల యాదగిరి రావు, ఈ అన్నదానం కార్యక్రమంలో ఎస్సై అంజనేయులు కు శాలువాతో సన్మానం చేశారు.



# బీరంగూడలో అంగరంగ వైభవంగా గణేష్ ఉత్సవాలు

**కోకాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ, గణేష్ నిమజ్జనం**

పటాన్చెరు,ఆగస్టు31,టైమ్స్ఆఫ్ వార్త:



బీరంగూడ ఆలయ కమిటీ కోకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గణనాథుని ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం పటాన్చెరు బీరంగూడ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కోకాల శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి లు హాజరై, స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం బీరంగూడ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గణనాథుని నిమజ్జన కార్యక్రమం వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎడ్ల రమేష్, ఆదిల్ల రవీందర్, పి.సూర్యప్రకాష్ రెడ్డి, కాటా సుధా శశిధర్ రెడ్డి, కొల్లూరు మల్లేష్ లు పాల్గొని, మాట్లాడుతూ... బీరంగూడ వెల్లేదారిలో మొట్ట మొదటిసారిగా ఆలయ కమిటీ వినాయకుడిని నిలబెట్టి, స్వామి వారికి ఉత్సవ కార్యక్రమాలు కన్నుల పండుగగా నిర్వహించడం మాకు ఎంతో సంతోషకరంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

# మాకు మరో వారం గడువు ఇవ్వండి.. స్పీకర్కు కడియం శ్రీహరి విజ్ఞప్తి

హైదరాబాద్ : మాకు మరో వారం రోజుల గడువు ఇవ్వండి అని ఫిరాయింపు ఎమ్మెల్యే కడియం శ్రీహరి రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ను కోరారు. ఆదివారం అసెంబ్లీ లాబీలో కడియం శ్రీహరి తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ స్పీకర్ నుంచి తమకు నోటీసు వచ్చింది వాస్తవమేనని అన్నారు. సెప్టెంబర్ 2వ తేదీలోగా నోటీసుకు సమాధానం ఇవ్వాల్సి ఉందని ఆయన తెలిపారు. అయితే ఈ గడువు సరిపోదని, ఈ గడువు తర్వాత కూడా తమకు అదనంగా మరో వారం రోజుల సమయం ఇవ్వాలని కోరగా అందుకు స్పీకర్ సమ్మతించారని ఆయన చెప్పారు. ఈ గడువులో తాము సమాధానం ఇస్తామని కడియం తెలిపారు. పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్లో చేరిన సంగతి తెలిసిందే. రాజ్యాంగంలోని పదవ షెడ్యూలు ప్రకారం ఫిరాయించిన ఎమ్మెల్యేల శాసనసభ్యత్వాలను రద్దు చేయాలని కోరుతూ బిఆర్ఎస్ ఒకవైపు స్పీకర్కు నోటీసు ఇవ్వడం, మరోవైపు కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఇదిలాఉండగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇటీవల ఫిరాయింపు ఎమ్మెల్యేలకు సమాధానం తెలియజేయాలంటూ నోటీసు పంపించారు.

# అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహా అన్న వితరణ

**ముఖ్య అతిథిగా ఎస్సై మేరుగు రాజు**


**వర్ధన్నపేట,ఆగస్టు31,టైమ్స్ఆఫ్ వార్త:**
అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహా అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ అంబేద్కర్ యువజన సంఘం వారి ఆధ్వర్యంలో మహా అన్నదాన దాతలు జలగం రజిత-సుమన్ కూతురు ఉదయ శ్రీ, వేల్పుల శారదా-అశోక్ ల సహకారంతో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి వర్ధన్నపేట ఎస్.ఐ మేరుగు రాజు ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రాయపురం కుమారస్వామి, పెద్దగోని కవిరాజు, సట్ల రాజు, అనిల్, యువజన సంఘం అధ్యక్షుడు జోగుల సంపత్, రాజశేఖర్, రాజు, శ్రీకాంత్, మైదం రంజిత్, పర్షి, హరీష్, శ్రీకాంత్, ఆదిత్య, సాయికిరణ్, సాయి, సంతు, కాలనీ పెద్దలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
01-09-2025



## ఎడపల్లి మండలంలో ఓటర్ల జాబితాలో అస్తవ్యస్తం...

- ఒకే యువకునికి మూడు ఓట్లు...
- జాబితాలో ఇంకెన్ని లోపాలో...?
- జాబితాలో అనేక తప్పులు...









టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలో ఓటర్ల తుది జాబితాలో అనేక తప్పులు,అసంబద్ధతలు ఉన్నాయని ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి.జాబితాలో ఒక వ్యక్తికి మూడు ఓట్లు ఉండటం, మృతుల పేర్లు ఉండటం, బతికున్నవారి పేర్లు గల్లంతు కావడం,అడ్రెస్ లు తారుమారు కావడం వంటి వింతలు వెలుగులోకి వచ్చాయి.పాలక, ప్రతిపక్ష పార్టీల నాయకులు ఈ లోపాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ,ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు.

### ఒకే వ్యక్తికి మూడు ఓట్లు...

జాన్కంపేట్ గ్రామంలోని 14వ వార్డులో 19ఏళ్ల యువకుడికి ఏకంగా మూడు ఓట్లు నమోదయ్యాయి. ఈ ఓట్లకు సంబంధించిన క్రమ సంఖ్యలు 4196, 4195, 4426.ఇది ఒక పెద్ద లోపంగా గ్రామస్తులు గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై గ్రామస్తులు,రాజకీయ నాయకులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.ఎడపల్లి మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఈ ఓటర్ల జాబితాపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జాబితాను తక్షణమే సరిచేసి, పారదర్శకమైన ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఈ లోపాల కారణంగా నిజమైన ఓటర్లు తమ హక్కును వినియోగించు కోలేకపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఎన్నికల అధికారులు స్పందించి,తప్పులను సరిదిద్దాలని ప్రజలు,రాజకీయ నాయకులు కోరుతున్నారు.

## కాళేశ్వరానికి కర్త, కర్మ, క్రియ కెసిఆరే

మొదటి పేజీ తరువాయి)..

ఆయన తెలిపారు. అప్పటి కేబినెట్ అనుమతి లేకుండానే ఈ ప్రాజెక్టు నిర్మాణానికి జీఓ ఇచ్చారని మంత్రి ఉత్తమ్‌కుమార్ ఆరోపించారు. కాళేశ్వరం కోసం రూ.87,449 కోట్లకు పైగా ఖర్చు చేశారని, తీరా ఇప్పుడు చూస్తే ప్రాజెక్టుకు గుండెకాయ లాంటి మేడిగడ్డ ప్రాజెక్టు కూలిపోయిందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఎద్దేవా చేశారు. రూ.21 వేల కోట్లతో మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు కట్టారని ప్రస్తుతం ఆ బ్యారేజీలు నిరుపయోగంగా మారాయన్నారు. 20 నెలల నుంచి అవి నిరుపయోగంగా ఉండటం చాలా బాధాకరమైన విషయమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మూడు బ్యారేజీల టెండర్ల విధానంలోనూ నిబంధనలు ఉల్లంఘించారని నివేదికలో కమిషన్ సూచించిందని ఆయన ఆరోపించారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును కట్టాలని 2013లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిందని, వాప్కోస్ రిపోర్ట్ కంటే ముందే మేడిగడ్డ దగ్గర బ్యారేజీ కట్టాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. 2014లో హైడ్రాలజీ క్లియరెన్స్ సైతం వచ్చిందని మంత్రి తెలిపారు. ప్రాణహిత చేవెళ్లపై 2014 నాటికే రూ.11 వేల 600 కోట్లు ఖర్చు పెట్టామని, ప్రాణహిత ప్రాజెక్టు అంచనా రూ.38 వేల 500 కోట్లు అయితే కాళేశ్వరం పూర్తి చేయడానికి రూ.లక్షా 27 వేల కోట్లు ఖర్చు చేశారని మంత్రి ఉత్తమ్ ఆరోపించారు. రూ.38 వేల 500 కోట్లతో పూర్తయ్యే ప్రాణహిత చేవెళ్లను అకారణంగా రీజన్ లేకుండానే కెసిఆర్ ప్రాజెక్టు డిజైన్‌ను మార్చి దానిని లక్షా 47 వేల కోట్ల రూపాయలకు పెంచారని మంత్రి ఉత్తమ్ ఆరోపించారు. అప్పటి సిఎం అహోదాలో కెసిఆర్ ఇంజనీర్‌లా వ్యవహారించి టెక్నికల్ అంశాల్లో జోక్యం చేసుకున్నారని ఉత్తమ్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఏడాదికి 195 టిఎంసిల నీటిని ఎత్తివేస్తామని బిఆర్‌ఎస్ చెప్పిందని, ఐదేళ్లలో మొత్తం 125 టిఎంసీలను మాత్రమే లిఫ్ట్ చేశారని, అందులో 35 టిఎంసీలను మళ్లీ సముద్రంలోకి వదిలేశారని ఆయన తెలిపారు. లక్షకు పైగా కోట్లు ఖర్చు చేసి కట్టిన ప్రాజెక్టులో అతి తక్కువ కాలంలోనే ఆరు పిల్లర్లు కూలిపోవడం దారుణమని మంత్రి ఉత్తమ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. సరైన ప్రణాళికలు లేకుండానే మేడిగడ్డ చేపట్టారని కమిషన్ రిపోర్ట్ ఇచ్చిందని, భూగర్భ జలాలు దృష్టిలో పెట్టుకుని ప్రాజెక్టు కట్టలేదని తేల్చిందని మంత్రి పేర్కొన్నారు.

## కాళేశ్వరంపై సిబిఐ

మొదటి పేజీ తరువాయి)..

### లోతైన దర్యాప్తు అవసరం..

'తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పినాకి చంద్రఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్ (సీఓఐ)ను నియమించింది. విచారణ కమిషన్ తన నివేదికను ఈ ఏడాది జూలై 31న ప్రభుత్వానికి సమర్పించింది. గత నెల 4న జరిగిన మంత్రిమండలి సమావేశం ఈ నివేదికను ఆమోదించింది. తదుపరి చర్చ జరిపేందుకు అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని కేబినెట్ చేసిన తీర్మానం ప్రకారం ఈ నివేదికపై శాసనసభలో చర్చ జరిగింది. పీసీ ఘోష్ విచారణ కమిషన్ నివేదికలో క్రిమినల్ చర్యలకు అరమైన అనేక లోపాలు, అవకతవకలను గుర్తించింది ఉద్దేశపూర్వకంగా వాస్తవాలను తొక్కిపెట్టడం, ఆర్థిక అవకతవకల వంటి అంశాలను ప్రస్తావించింది. మూడు బ్యారేజీల నిర్మాణంలో తప్పు జరిగిందని.. అసలు ప్రణాళిక లేదని కమిషన్ తేల్చిచెప్పింది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) నివేదిక ప్రకారం మేడిగడ్డ బ్యారేజీ వైఫల్యానికి ప్లానింగ్, డిజైన్, క్వాలిటీ కంట్రోల్ లోపాలు కారణమని తేలింది. నాణ్యత, నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల నిర్మాణంలో లోపాలు ఏర్పడ్డాయని ఎన్డీఎస్ఏ గుర్తించింది. ఈ అంశాలన్నింటిపై లోతుగా, మరింత సమగ్రంగా దర్యాప్తు చేయాల్సిన అవసరాన్ని ఎన్డీఎస్ఏ విచారణ కమిషన్ నివేదికలు స్పష్టం చేశాయి' అని సీఎం రేవంత్రెడ్డి వ్యాఖ్యానించారు.

### కాంట్రాక్టర్ల కోసమే మేడిగడ్డకు మార్పు

'కేసీఆర్ ఆదేశాల మేరకే మేడిగడ్డ వద్ద బ్యారేజ్ నిర్మాణానికి వ్యాప్కోస్ నివేదిక ఇచ్చింది. లిఫ్టులు, పంపుల సంఖ్య పెరగడంతోనే ప్రాజెక్టు అంచనా వ్యయం పెరిగంది. కాంట్రాక్టర్ల కమీషన్లకు తలొగ్గి నిర్మాణ లోపాలపై కేసీఆర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో మేడిగడ్డ కుప్పకూలింది. దుర్మార్గంగా ఆలోచించి దోపిడీ దొంగగా మారి తెలంగాణ సొత్తు లక్షల కోట్ల రూపాయలు కేసీఆర్ దోచుకున్నాడు. కేసీఆర్కు, ఆయన కుటుంబానికి వందల ఎకరాలు, ఫామ్ హౌస్లు, మీడియా సంస్థలు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలి? కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.85,449 కోట్లు అప్పు తీసుకున్నారు ప్రాజెక్టు నిర్మాణం కోసం కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.85,449 కోట్లు అప్పు తీసుకున్నారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు ఊరుపేరు మార్చి రూ.1.50 లక్షల కోట్ల ధారాన్ని తెలంగాణపై మోపారు. తెచ్చిన రుణంలో ఇప్పటివరకు అసలు, వడ్డీ కలుపుకుని రూ.49.835 కోట్లు బ్యాంకులకు అప్పు చెల్లించాం అసంపూర్తిగా మిగిలి ఉన్న ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలంటే ఇంకా రూ. 47 వేల కోట్లు అవసరం ఉంది. లోపభూయిష్ట నిర్ణయాలతో ఆర్థికభారం మోపిన కేసీఆర్, హరీశ్రావును శిక్షించాల్సిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వం పూర్తిచేయాల్సిన ప్రాణహిత ప్రాజెక్టు ఉసురు తీసి ఉరి వేసింది. కేసీఆర్ కాదా? కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా తెచ్చిన అప్పులను రీ-స్ట్రక్చర్ చేసి వడ్డీ భారాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నాం. నేను ఢిల్లీకి సర్కస్ చూడటానికి వెళ్లడం లేదు. ఇప్పటివరకు ప్రధాని మోదీని కలిసి రూ.26,400 కోట్ల రుణం రీ-స్ట్రక్చర్ చేసి ఏటా రూ. 4. 4 వేల కోట్లు ఆదా చేస్తున్నాం. రుణాలు రీ-స్ట్రక్చర్ అయితే ప్రతి నెలా రూ. వేయి కోట్లు ఆదా అవుతాయి. నాకు ప్రధాని మోదీ బడే భాయ్. జెండా, ఎజెండా వేరైనా అనుమతులు, నిధులు తెచ్చుకునే బాధ్యతపై నాపై ఉంది. మోదీని కలిసేందుకు నాకు భేషజాలు లేవు' అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

## ఎస్బిఐ బంగారం స్కాం లో నిందితుల అరెస్ట్


### ముగ్గురు బ్యాంక్ సిబ్బందితో కలిపి 44 మందిని అరెస్టు
### రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా కలెక్టర్:-
జిల్లాలో సంచలనం సృష్టించిన చెన్నూరు ఎస్బిఐ బంగారం బ్యాంక్ స్కామ్ లో బ్యాంక్ సిబ్బంది ముగ్గురు తో కలిపి మొత్తం 44 మంది నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఆదివారం రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎస్బిఐ రీజినల్ మేనేజర్ రితీష్ కుమార్ గుప్తా ఎస్బిఐ చెన్నూరు శాఖలో 42 గోల్డ్ లోన్ ఖాతాల ఆభరణాలు 25.17 కిలోల బంగారం, వాటి విలువ 12.6 కోట్ల రూపాయలు, నగదు 1.10 కోట్ల రూపాయలు దుర్వినియోగం చేయబడి, దొంగలించబడ్డాయని ఆగస్టు 23న చెన్నూరు పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ పర్యవేక్షణలో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, దర్యాప్తు బాధ్యతను జైపూర్ ఏసిపి ఏ వెంకటేశ్వర్లు నకు అప్పగించి, దర్యాప్తును ముమ్మరం చేశారు. దర్యాప్తు అధికారి, ప్రత్యేక బృందాలు బ్యాంకును తనిఖీ చేసి, సాంకేతిక ఆధారాలు సేకరించి బ్యాంక్ క్యాషియర్ నరిగె రవీందర్ ఖాతాలో ఆడిట్ నిర్వహించగా, భారీగా అనుమానాస్పద డిపాజిట్లు ఉన్నట్లు గుర్తించారు. ప్రధాన నిందితుడు నరిగె రవీందర్ ను అదుపులోకి తీసుకొని, విచారించగా, ఆయన నేరం అంగీకరిస్తూ, తాను అక్టోబర్ 2024 ముందు ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్లో 40 లక్ష రూపాయలు పోగొట్టుకున్నానని ఆ నష్టాన్ని పూడ్చుకోవడం కోసం, మరింత బెట్టింగ్ కొనసాగించడానికి బ్రాంచ్ మేనేజర్ వెన్నపురెడ్డి మనోహర్, బ్యాంక్ ఔట్సోర్సింగ్ ఉద్యోగి లక్కాకుల సందీప్ లతో కలిసి బ్యాంకులో మోసానికి పాల్పడ్డానని నేరం అంగీకరించాడని తెలిపారు బ్యాంక్ కరెన్సీ ఛెస్ట్ తాళం బ్యాంక్ మేనేజర్, క్యాషియర్ సంయుక్త ఆధీనంలో ఉండగా, మేనేజర్ వెన్నపురెడ్డి మనోహర్ ఆ తాళాన్ని క్యాషియర్ కు అందజేశారు. దానిని ఉపయోగించి, క్యాషియర్ నరిగె రవీందర్ బ్యాంకు మేనేజర్, అవుట్సోర్సింగ్ ఉద్యోగి సహకారంతో బంగారు, నగదు దొంగలించాలని పథకం రచించాడు. అక్టోబర్, 2024 నుండి తరచు గోల్డ్ లోన్ చెస్ట్ నుండి బంగారం తీసి, తన స్నేహితులైన మంచిర్యాలకు చెందిన ఎస్బిఎఫ్సి సేల్స్ మేనేజర్ కొంగోండి బీరేష్, కస్టమర్ రిలేషన్ మేనేజర్ కొడాటి రాజశేఖర్, సేల్స్ ఆఫీసర్ బొల్లి కిషన్ లకు అప్పగించేవాడు, వారు ఆ బంగారాన్ని ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలలో తాకట్టుపెట్టి, డబ్బులు తమ ఖాతాలో జమచేసి, కొంత కమిషన్ తీసుకొని, మిగతా మొత్తాన్ని క్యాషియర్ రవీందర్ కు బదిలీ చేసేవారు. ఇప్పటివరకు నిందితులు పది ప్రైవేట్ గోల్డ్ లైనింగ్ కంపెనీలైన ఎస్బిఎఫ్సి, ఇండేల్ మనీ, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, గోదావరి అర్బన్, మణపురం, ముత్తూట్ ఫిన్గ్రాఫ్, ముత్తూట్ మినీ తదితర కంపెనీలో 44 మంది పేర్లపై 142 గోల్డ్ లోన్లు తీసుకున్నారు. అదేవిధంగా క్యాషియర్ నరిగె రవీందర్ బ్రాంచ్ మేనేజర్ తో కుమ్మక్కై తన భార్య, మరిది, స్నేహితుల పేర్లతో తప్పుడు గోల్డ్ లోన్లు 42 మంజూరు చేసి, బంగారం లేకుండానే 1.58 కోట్ల రూపాయలు అనగా 4.14 కిలోల బంగారం తాకట్టు పెట్టినట్లుగా చూపిస్తూ, డబ్బులు విత్ డ్రా చేశారు. అదేవిధంగా క్యాషియర్ రవీందర్ ఏటీఎంలో నగదు రీఫిల్ చేసే సమయంలో సైతం డబ్బులు అపహరించేవాడని తెలిపారు. దర్యాప్తు అధికారి ఇప్పటివరకు మూడు బ్యాంక్ అధికారులను, వారికి తోడ్పడిన 41 మొత్తం కలిపి 44 మందిని అరెస్టు చేశారన్నారు. అదే విధంగా ఈ కేసులో ఇప్పటివరకు ఎస్బిఎఫ్సి, ఇండెల్ మనీ, గోదావరి అర్బన్, ముత్తూట్ మినీ, ఐఐఎఫ్ఎల్ నుంచి 15.23 కిలోల బంగారు నగలు రికవరీ చేశారని, మిగతా బంగారు ఆభరణాలు ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, మంచిర్యాల మణపురం, ముత్తూట్ ఫిన్ క్రాప్, చెన్నూరు ముత్తుట్ ఫిన్ క్రాప్, చెన్నూరు ముత్తుట్ మిని నుంచి రికవరీ చేయవల్సి ఉందని తెలిపారు. ఈ కేసులో గోల్డ్ లోన్ కంపెనీ మేనేజర్ల పాత్ర పై విచారణ నిర్వహిస్తున్నారన్నారు. ఈ కేసును తక్కువ కాలంలోనే చాకచక్యంగా ఛేదించినందుకు డిసిపి మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, జైపూర్ ఏసిపి ఏ వెంకటేశ్వర్లు, చెన్నూరు సిఐ దేవేందర్ రావు, చెన్నూరు రూరల్ సీఐ ఆర్ బన్సీలాల్, శ్రీరాంపూర్ సిఐ డి వేణు చందర్, మంచిర్యాల రూరల్ సీఐ ఏ అశోక్, డబ్ల్యూపిఎస్ ఇన్స్పెక్టర్ కె నరేష్ కుమార్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ బాబురావు, ఎస్ఐ లు పి సుబ్బారావు, శ్రీధర్, రాజేందర్, శ్వేత, సంతోష్, లక్ష్మీప్రసన్న, కోటేశ్వర్, ఉపేందర్ రావు, చంద్రశేఖర్, రవి, హెడ్ కానిస్టేబుల్ లు శంకర్, రవి, కానిస్టేబుల్ లు రమేష్, ప్రతాప్, తిరుపతి, లింగమూర్తి లను సిపి అభినందించారు.

## చర్చ అసెంబ్లీలో కాదు.. పార్లమెంటులో జరగాలి

మొదటి పేజీ తరువాయి)..



ఇప్పటికైనా సీఎం మాట తీరు మార్చుకోవాలని సూచించారు. విధానపరంగా ఎన్ని విభేదాలున్నా తమ పార్టీ మొదటి నుంచి బీసీలకు పెద్దపీట వేసిందని గుర్తు చేశారు. బీసీ బిల్లుకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు కేటీఆర్ ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు ప్రవేశపెట్టిన సవరణ బిల్లుకు బీజేపీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఆ పార్టీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు. కామారెడ్డిలో కాంగ్రెస్ ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌పై సభలో చర్చ జరగాలని లయన డిమాండ్ చేశారు. కాళేశ్వరానికి కర్త, కర్మ, క్రియ కెసిఆరే

## ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేస్తాం

మొదటి పేజీ తరువాయి)..



నెలకొన్నదని తెలిపారు. ద్వైపాక్షిక సంబంధాలను స్థిరంగా ఉంచేందుకు తీసుకున్న రెండు ముఖ్యమైన చర్యలను మోడీ వివరించారు. 'కైలాస్ మానస సరోవర్ యాత్ర తిరిగి ప్రారంభమైంది. రెండు దేశాల మధ్య నేరుగా విమాన సర్వీసులు కూడా నడుస్తున్నాయి' అని అన్నారు. విమాన సర్వీసులను తిరిగి ప్రారంభించడంపై ఆయన ప్రకటన చేయడం ఇదే మొదటిసారి. 'మన సహకారం రెండు దేశాలకూ చెందిన 2.8 బిలియన్ల ప్రజల ప్రయోజనాలతో ముడిపడి ఉంది. మానవాళి సంక్షేమానికి కూడా ఇది దోహదపడుతుంది. ద్వైపాక్షిక సంబంధాలను ముందుకు తీసుకుపోవడానికి మేము కట్టుబడి ఉన్నాం' అని ప్రధాని చెప్పారు. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ ఈ కూడా చర్చల్లో భాగస్వాములయ్యారు. ఉగ్రవాదం ప్రపంచ దేశాలకు ముప్పుగా పరిణమించిందని, దానిపై కలసికట్టుగా పోరాడాలని మోడీ సూచించారు. సమావేశం వివరాలను సామాజిక మాధ్యమం ఎక్స్‌లో మోడీ తెలియజేశారు. సరిహద్దులో శాంతి, ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పేందుకు రెండు దేశాలు అంగీకరించాయని చెప్పారు. ద్వైపాక్షిక, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై అవగాహనను పెంచుకోవాల్సిన అవసరం ఉన్నదని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. వచ్చే సంవత్సరం భారత్‌లో జరిగే బ్రిక్స్ సదస్సుకు హాజరు కావాల్సిందిగా జిన్‌పింగ్‌ను మోడీ ఆహ్వానించారు.

### శత్రువులుగా, ముప్పుగా చూసుకోవద్దు : జిన్‌పింగ్

'చైనా, భారత్ దేశాలు ప్రాచీన తూర్పు నాగరికతలు. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశాలు. గ్లోబల్ సౌత్‌తో ముఖ్యమైన సభ్యులు. రెండు దేశాల ప్రజలకు ప్రయోజనం కలిగించడం, వర్ధమాన దేశాల మధ్య ఐక్యతను, పునరుజ్జీవనాన్ని పెంచడం, మానవ సమాజ అభివృద్ధిని ముందుకు నడిపించడం వంటి ముఖ్యమైన బాధ్యతలను అవి నిర్వర్తిస్తున్నాయి. మంచి ఇరుగు పొరుగు స్నేహితులుగా, భాగస్వాములుగా పరస్పర విజయాలు సాధిస్తున్నాయి. డ్రాగాన్, ఏనుగుల నృత్యం మాత్రమే భారత్, చైనాలకు సరైన ఎంపిక' అని జిన్‌పింగ్ తెలిపారు.

## ఘోష్ కమిషన్ నివేదిక చిత్తుకాగితం

### ఇది కక్షసాధింపు చర్యల్లో భాగమే
### వరదల్లో కాంగ్రెస్ బురదరాజకీయం
### ఆర్థిక అవకతవకలు ఒట్టిమాటే : అసెంబ్లీలో మాజీ మంత్రి హరీశ్‌రావు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పీసీ ఘోష్ కమిషన్ నివేదిక డొల్ల అనీ, ఒక చిత్తు కాగితమని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే టి హరీశ్‌రావు విమర్శించారు. రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే ఈ నివేదిను రూపొందించారని అన్నారు. ఆదివారం అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. భారీ వర్షాలు, వరదలతో ప్రజలు అనేక బాధలు పడుతున్నారని అన్నారు. ఈ సమయం లో కాంగ్రెస్ ప్రభుత్వం బురద రాజకీయం చేస్తున్నదని వివరిం చారు. కమిషన్ ఆఫ్ ఎంక్వయి రీస్ యాక్టు-1952 ప్రకారం నోటీసులు ఇవ్వకుండా నిబంధనలు పాటించకుండా ఈ నివేదికను ఘోష్ కమి షన్ రూపొందించిందని విమర్శించారు. చట్టబద్ధంగా విచారణ జరగనందునే హై కోర్టును ఆశ్రయించామని వివ రించారు. మాజీ సీఎం కేసీఆర్, తనతోపాటు అధికారులకు 8 బీ ప్రకారం నోటీసు ఇవ్వకుండా కమిషన్లు ఇచ్చే నివేదికలు చిత్తు కాగితంతో సమానమని వ్యాఖ్యానించారు. గతంలో కోర్టులిచ్చిన తీర్పు లను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎమర్జెన్సీ విధించినందుకు మాజీ ప్రధాని ఇందిరాగాంధీపై వేసిన షా కమిషన్‌పై ఆమె, లిబర్ హాన్ కమిషన్‌పై బీజేపీ నేత ఎల్‌కె అద్వానీ కోర్టుకు వెళ్లారని వివరించారు. వారు కోర్టుకెళ్తే ఒప్పు, తాము న్యాయస్థానానికి వెళ్తే తప్పు ఎలా అవుతుందని ప్రశ్నించారు. 660 పేజీల ఘోష్ కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చ పెట్టకుండా ఆపాలంటూ తాను కోర్టును ఆశ్రయించలేదని చెప్పారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అడ్వకేట్ జనరల్ ద్వారా పిటిషన్‌ను తెప్పించుకోవాలని సూచించారు. నిబంధనల ప్రకారం విచారణ జరగనందున ఘోష్ కమిషన్ నివేదికను రద్దు చేయాలంటూ కోర్టును కోరామన్నారు. తాము సుప్రీంకోర్టుకు వెళ్తే ఆ నివేదిక క్వాష్ అవుతుందనే ఆందోళనతోనే సీఎం రేవంత్‌రెడ్డి కేవియట్ పిటిషన్ దాఖలు చేశారని చెప్పారు. అందుకే ఆదరాబాదరగా ఆదివారం అసెంబ్లీలో చర్చకు పెట్టారని అన్నారు. పీసీ ఘోష్ కమిషన్ తమ హక్కులను కాలరాసిందన్నారు. విచారణను ఎదుర్కొనే పౌరులు, నాయకులు, అధికారులకు హక్కులుంటా యని వివరించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999